ఒంటిమిట్ట ఎస్బీఐ ఏటీఎంలో రూ.36 లక్షల చోరీ

పోలీస్‌స్టేషన్ పక్కనే సంఘటన

విశాలాంధ్ర -ఒంటిమిట్ట : ఒంటిమిట్ట బస్టాండ్ లోని భారతీయ స్టేట్ బ్యాంక్ ఎటీఎంలో ఆదివారం తెల్లవారుజామున మూడు గంటల ప్రాంతంలో 36 లక్షల 11,400 చోరీ చేశారు. పోలీస్ స్టేషన్ కు కూత వేటుదూరంలో ఈ సంఘటన చోటు చేసుకోవడం ప్రజలను విస్మయం నికి గురి చేస్తోంది. కారులో వచ్చిన దొంగలు గ్యాస్ కట్టలను ఉపయోగించి ఏటీఎం డోర్ ను బద్దలు కొట్టారు అనంతరం ఏటీఎంలో ఉన్న 36 లక్షలు దోచుకెళ్లారు సీసీ కెమెరాల్లో రికార్డు కాకుండా తలకు రుమాలు చుట్టుకుని చాకచక్యంగా చోరీ చేశారు. ఆదివారం సెలవు కావడంతో శనివారం 39 లక్షలు ఏటీఎంలో బ్యాంక్ అధికారులు నింపారు. కాగా ఒంటిమిట్టలో తరచు షాపుల్లో మాత్రమే చోరీలు జరిగేవి ఇప్పుడు ఏకంగా పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న ఏటీఎంను దొంగలు టార్గెట్ చేయడం పోలీసులకు సవాల్ విసిరారు. ఏటీఎంలో చోరీ జరిగినట్లు -4లో

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం 23, సెప్టెంబర్ 2024 | 8 పేజీలు

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

దీపావళి నుంచి మూడు సిలిండర్ల పథకం

మహిళలకు త్వరలో ఉచిత బస్సు ప్రయాణం

మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి : పేదల సంక్షేమమే తమ కర్తవ్యంగా అర్హులందరికీ పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అందజేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాయచోటి మండల పరిధిలోని సిబ్యాల గ్రామంలో "ఇది మంచి ప్రభుత్వం" ప్రజా దర్బార్ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎవరు చేయని విధంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన 100 రోజులలో వివిధ సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల నుంచి ఇది మంచి ప్రభుత్వం అని ఒక గుర్తింపు తీసుకురావడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీల లో భాగంగా వచ్చే దీపావళికి అర్హులైన ప్రతి ఇంటికి మూడు సిలిండర్లు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించి త్వరలో విధి విధానాలు రూపొందించి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని త్వరలో కల్పించడం జరుగుతుందన్నారు. గతంలో పెన్షన్లు కొందరికి మాత్రమే ఇచ్చే వాళ్ళని నేడు కుల మత ప్రాంత భేదాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ మొత్తాన్ని పెంచి వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు మేలు కలుగజేస్తుందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని వివిధ కేటగిరీలకు చెందిన పెన్షన్లు వారి ఇంటి వద్దనే ప్రతినెల ఒకటో తేదీన వంద శాతం పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేద ప్రజలు ఎవరు ఆకలితో పస్తులు ఉండకూడదనే ముఖ్య ఉద్దేశంతో అన్న క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కోట్లాదిమంది రైతులు ఉరి వేసుకునే విధంగా తెచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దుచేసి రైతులను ఆదుకోవడం జరుగుతుందన్నారు. డ్వాక్రా మహిళల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసేందుకు వారికి ఐదు నుంచి -3లో

రెగ్యులర్ తహసీల్దార్ లేక

ప్రజలు ఇక్కట్లు

విశాలాంధ్ర - అట్లూరు : కడప జిల్లా బద్వేల్ రెవెన్యూ డివిజన్ అట్లూరు మండల సామాన్య ప్రజలకు తాసిల్దార్ కార్యాలయంతో ఏదో ఒక రకంగా పని ఉంటుంది. అట్లూరు మండలానికి రెగ్యులర్ తాసిల్దార్ లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్న మాట వాస్తవము. ఎన్డీఏకూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు దాటినప్పటికీ తెలుగుదేశం పార్టీ పరిపాలన గురించి ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు కానీ బయట ప్రాంతాలలో తాసిల్దార్లు కొత్తగా జాయిన్ అవుతున్నప్పటికీ అట్లూరు లాంటి మండలానికి రెగ్యులర్ తాసిల్దార్ రాకపోవడంతో పనులు జరగడంలో ఆలస్యం గా జరుగుతు న్నాయని ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న డిప్యూటీ తాసిల్దార్ కు ఎఫ్ఎసి ఇచ్చినప్పటికీ కొంతమంది రైతుల తమ పాసుపుస్తకాలు, ముటేషన్ అప్లై చేసినా తమకు పూర్తిస్థాయిలో ఆన్లైన్ ముటేషన్ చేయుటకు అధికారం రాలేదని పొంతన లేని సమాధానాలతో తమ చేతుల్లో ఏమీ లేదని సమాధానం దాట వేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ మండలానికి రెగ్యులర్ తాసిల్దార్ ను కేటాయించి ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ముందంజలో ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఎమ్మార్వో లు రాకపోవడానికి కారణం రాజకీయం కారణాలు ఏమైనా ఉన్నాయా మరి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అర్థం కావడం లేదని వాపోతున్నారు. బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త యువ నాయకుడు రితీష్ రెడ్డి అట్లూరు మండలానికి రెగ్యులర్ తాసిల్దార్ కోసం ఎందుకు చొరవ చూపడం లేదని మండల ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ఎమ్మెల్యే ఆర్.మాధవి రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరంలోని టివి టెక్నీషియన్ల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని కడప ఎమ్మెల్యే ఆర్ మాధవి రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక వైఎస్సార్ ప్రెస్ క్లబ్ లో కడప సిటి టివి టెక్నీషియన్ల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎలక్ట్రానిక్స్ అండ్ టివి మెకానిక్స్ ట్రేడ్ యూనియన్ సమావేశం జరిగింది ఇందులో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ టివిలు సక్రమంగా పని చేయాలంటే మీ అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. టెక్నీషియన్స్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తాను ఎప్పుడూ -5లో

అర్హులందరికీ భరోసా

- కొత్త పింఛన్ల మంజూరుకు కసరత్తు
- త్వరలో మార్గదర్శకాలు
- 50ఏళ్ళు దాటిన వారికీ
- అనర్హుల ఏరివేత

విశాలాంధ్ర-యర్రగుంట్ల: రాష్ట్రంలోఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికలహామీలను ఒకొక్కటిగా అమలు చేస్తూవ స్తోంది. తాజాగా కొత్త పింఛన్లు మంజూరుచేయాలని నిర్ణయంతీసుకుంది. దీనికి అవసరమైన మార్గదర్శకాలు రూపొందిం చేందుకుఐదుగురు మంత్రులతో ఉపసంఘం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. వైకాపా హయాంలో తగిన అర్హతలు ఉండి ఏళ్లతరబడి పింఛన్ మంజూరుకానివారంతా ప్రస్తుత ప్రభుత్వంలో న్యాయంజరుగుతుందని ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటి వరకు ఎర్రగుంట్ల మండలం అర్బన్,రూరల్ ప్రాంతాల్లో వివిధరకాల పింఛన్లు 9215మంది పొందుతున్నారు. తాజా నిర్ణయంతోఈ సంఖ్య మరింతపెరిగే అవకాశం ఉంది.

50ఏళ్లు దాటినవారికి: వైకాపా ప్రభుత్వ హయాంలో పెద్దసంఖ్యలో అనర్హులకు పింఛన్లు మంజూరుచేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఆపార్టీనాయకుల ఒత్తిళ్లతో అనర్హులకు సదరం ధృవపత్రాలు జారీచేసి దివ్యాంగ పింఛన్లు మంజూరు చేసినట్లు విమర్శలు ఉన్నాయి. ఒంటరి మహిళ విభాగంలో అనర్హులకు లబ్ది చేకూర్చినట్లు ఆరోపణలు -2లో

కూటమి వంద రోజుల పాలనకు ప్రజల్లో విశేష స్పందన

విశాలాంధ్ర -మదనపల్లి : ఏపీలో కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలనకు ప్రజల్లో విశేష స్పందన లభిస్తోం దని టిడిపి నాయకులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచనలు మేరకు ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఇందులో భాగంగా ఆదివారం14వ వార్డు పరిధిలో యన్.వి.ఆర్ వీధి, శేష్ మహల్ ఏరియాలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు కార్యక్రమాల గురించి వివరించి స్టిక్కర్లను అంటించారు. ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను పగడ్బం దీగా అమలు చేస్తుందన్నారు. ఎమ్మెల్యే షాజహాన్ సహకారంతో 14వ వార్డులో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. అదేవిధంగా సోమవారం పట్టణం లోని జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల నందు నిరుద్యోగుల కోసం ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరు గుతోందని, నియోజకవర్గం లోని ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్, డిగ్రీ విద్యార్థులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చలపతి, ఖాదర్ బాషా, స్వామి, నారాయణ మరియు సచివాలయ ఉద్యోగులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

బోరెడ్డిగారిపల్లెలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

విశాలాంధ్ర- గాలివీడు: తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పా టు అయి వంద రోజులు పూర్తి అయినా సంద ర్భంగా బోరెడ్డి గారిపల్లె గ్రామ పంచాయితీలో పంచాయితీ కార్యదర్శి మస్తాన్ భీ ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలలో ఒకేసారి పింఛన్ల పెంపు అన్నా క్యాంటీన్ల ఏర్పాటు వంటి కార్యక్రమాలపై బోరెడ్డిగారి పల్లె, సుగాలి తండా, బక్కిరెడ్డిగారి పల్లె, గొందిపల్లె లలో ఇల్లు ఇల్లు తిరిగి ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమం లో ఎంపీటీసీ చంద్రప్రకాష్ రెడ్డి, మాజీ సర్పంచ్ మహమ్మద్ రఫీ,టీడీపీ సీనియర్ నాయకులు నాగేశ్వరరావు, వెల్ఫేర్ అసిస్టెంట్ ఖాదర్ భాష, మహిళా పోలీస్ జ్యోతి,టీడీపీ నాయకులు శివ శంకర, బాలాజీ, పద్మనాభ య్య, పక్కీర్ భాష,మహమ్మద్,ఫీల్డ్ అసిస్టెంట్ వీరంజినే యులు, నాగేశ్వర్ నాయక్, మల్లేశ్వర్ నాయక్ పాల్గొన్నారు.

హౌసింగ్ లేఅవుట్లను పరిశీలించిన మునిసిపల్ కమీషనర్

విశాలాంధ్ర - బద్వేలు : పురపాలక పరిధిలో గల హౌసింగ్ లేఅవుట్ లను కమీషనర్ పరి శీలించి లేఅవుట్ లలో మౌళిక సదు పా యాలను పూర్తి చేయా లని ఇంజనీరింగ్ అధికారులకు సూ చించారు. స్వంతంగా కట్టు కుంటూ వివిధ స్థాయిలో నిలిచిన గృహా లు, కాంట్రా క్టర్ ద్వారా కట్టుకుంటూనిలిచిపోయి గృహాలు కూడా కాంట్రాక్టర్ ను సమన్వ యం చేసుకుంటూ అక్టోబర్ చివరి నాటికి ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. అక్టోబర్ చివరి నాటికి ఇల్లు పూర్తి కాకపోతే రావలసిన అమౌంట్ వెనక్కి పోయే అవ కాశం వుంది కాబట్టి త్వరితగతిన పూర్తి చేసుకోవాలని తెలిపారు. మీ వివరా లు సచివాలయం లో సమర్పిస్తే ఆ వివరాలు విజయ వాడ హెడ్ ఆఫీ సుకి పంపి మీరే కట్టుకునే విధంగా ఏర్పాట్లు చేయబడును సకాలంలో బిల్లులు పడేలా చర్యలు తీసుకుంటామని కలెక్టరు ఆదేశించి యున్నారని మునిసిపల్ కమీషనర్ తెలిపారు.

భక్తుల కొంగుబంగారం రెడ్డమ్మ కొండ ఆలయం

విశాలాంధ్ర - గుర్రంకొండ: రెడ్డమ్మ దేవత దేవస్థానమునకు భక్తు లు అధిక సంఖ్యలో విచ్చేసి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులు చెల్లించుకున్నారు. సంతానం లేని మహిళలు అర్చకు లు ఇచ్చే ఆకు పసరు మందును సేవించి, ఆలయ పుష్కరిణిలో స్నాన మాచరించి అమ్మవారి సన్నిధానం వద్ద వరపడి అమ్మవారిని సేవించు కున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈఓ శ్రీమతి మంజుల తెలియజేశారు.

ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

అధ్యక్షులుగా అబ్బూరి ప్రభాకర్ నాయుడు

విశాలాంధ్ర -రాజంపేట: ఆంధ్రప్రదే శ్ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆది వారం రాజంపేట ప్రైవేట్ స్కూల్స్ నూతన కార్యవర్గం ఎన్నికలు స్థానిక శ్రీ సాయి విద్యాల యం హై స్కూల్ లో నిర్వహిం చారు. రాజం పేట ప్రైవేట్ స్కూల్స్ అసోసియే షన్ అధ్యక్షుడుగా శ్రీ విద్యా నికేతన్ కరస్పాం డెంట్ అబ్బూరి ప్రభాకర్ నాయుడు, ప్రధాన కార్యదర్శి గా కె.సుభాష్ (కింగ్ బ్రిడ్జి స్కూల్ కరస్పాం డెంట్), కోశాధికారిగా ఎస్. రవీంద్ర నాయుడు (రైన్బో స్కూల్ కరస్పాండెం ట్), ఉపాధ్యక్షులు గా కొండూరు భరత్ కుమార్ రాజు(శాన్వి స్కూల్), గుర జాల రెడ్డయ్య నాయుడు(షిరిడి సాయి రేయిన్ బో స్కూల్), సహాయ కార్యదర్శి గా వెంకట సుబ్బయ్య (అమ రావతి స్కూల్), నవాబ్ ఖాన్ (ఐడియల్ స్కూల్), లీగల్ అడ్వ సర్‌గా బాసినేని రమేష్ నాయు డు(బివిఎస్ స్కూల్) లు ఏకగ్రీ వంగా ఎన్నిక య్యారు. ఎన్నికల పర్యవేక్షకులు గా కడప జిల్లా ప్రైవేట్ స్కూల్స్ జిల్లా అధ్యక్షుడు గంగయ్య, ఉపాధ్య క్షుడు వెంకట సుబ్బయ్యలు నిర్వహించారు. ఈ సం దర్భంగా అధ్య క్షుడిగా ఎన్నికైన ప్రభాకర్ నాయుడు మాట్లాడుతూ అందరి సహకారంతో ప్రైవేట్ స్కూల్స్ బలోపేతానికి కృషి చేస్తా అన్నారు.

ప్రైవేటు పాఠశాలల నూతన కార్యవర్గ ఏర్పాటు

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు నియోజకవర్గం ప్రైవేటు పాఠశాల యాజమాన్య సం ఘం ఆధ్వర్యంలో మైదు కూరు లోని వాసవి హై స్కూల్ యందు ఆదివారం ఉదయం 11 గంటలకు సర్వసభ్య సమావేశం జరిగినది,ఈ సమావేశమునకు మైదుకూరు నియోజ కవర్గం పరిధిలోని 24 పాఠశాలల అధినేతలు పాల్గొని ప్రైవేట్ పాఠశాలలు నేడు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై చర్చించడం జరిగినది. ఈ సమస్యలను ఎదుర్కొనుటకు పాఠశా లల మేనేజ్మెంట్ అందరూ సం ఘటితం కావలెనని నిర్ణయించి నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమం యందు నూతనంగా ఎన్నిక కాబడిన కార్యవర్గ సభ్యులను హాజరైన సభ్యు లందరూ హర్షధ్వానముల ద్వారా ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగినది. ఎన్నికైన కార్యవర్గం సభ్యులు.. గౌరవ అధ్యక్షులుగా డి వేణుగోపాల్ రెడ్డి గాయత్రీ హై స్కూల్, టి వెంక టేశ్వర్లు టీవీఎస్ ఎం స్కూల్, పి. వసుంధర దేవి శారదా స్కూల్. సలహాదా రులుగా ఐవి రమణారెడ్డి, వరుణ్ హై స్కూల్, అధ్యక్షులు గా డాక్టర్ టి సుధాకర్ రెడ్డి రెయిన్బో స్కూల్, జనరల్ సెక్రెటరీగా బి. నాగేశ్వర్ రెడ్డి స్వామి వివేకానంద విద్యానికేతన్, ట్రెజరర్ గా ఏ. ఆంజనేయులు శివ చైతన్య హై స్కూల్, ఆర్గ నైజింగ్ సెక్రటరీలుగా టీ.సాయి ఓబుల్ రెడ్డి సాయి స్కూల్, బి. రామకృష్ణారెడ్డి వాసవి స్కూల్, ఉపాధ్య క్షులుగా ఎం. రామ్మోహన్ రెడ్డి,శంకరా చార్య హై స్కూల్, ఎం. గురుస్వామి యాదవ్, లిఖిత హై స్కూల్, ఉప కార్యదర్శులుగా ఎం.ఎస్.మహబూబ్ బాషా సాయి కృపా స్కూల్, ఎస్ రాజేశ్వరి సాయి తేజ హై స్కూల్, ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యవర్గ సభ్యులు రెండు సంవత్సరాలు పదవి కాలం ఉంటుందని అధ్యక్షులవారు తెలియజేశారు.

అర్హులందరికీ భరోసా..

(మొదటి పేజీ తరువాయి) ఉన్నాయి. తెదేపా,జనసేన, భాజపా సానుభూతిపరుల పింఛన్లు ఆరంచెల తనిఖీపేరిట తొలగించా రనే ఆరోపణలు కూడా ఉన్నాయి. మరో పక్క చాలా మంది అర్హత లు ఉన్నా ఆధార్‌కార్డుల్లో వయస్సు నమోదు,ఇతర అంశా ల్లో పొరపాట్లకారణంగా పింఛన్లు పొందలేక పోయారు. ఇలాంటి వారిని సరిచేయడంతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం 50ఏళ్ళు దాటిన ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలకు పింఛన్లు మంజూరు చేసేదిశగా ఎన్డీఏ సర్కారు చర్యలు చేపట్టింది. ప్రభుత్వం నుండి మార్గ దర్శకాలు వచ్చిన తరువాత దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఉంటుందని డీఆర్డీఏ అధికారులుచెబుతున్నా రు.

అనర్హుల ఏరివేత: కొత్తపింఛన్ల మంజూరుతో పాటు అనర్హుల ఏరివేతపైకూడా ప్రభుత్వం దృష్టిపెట్టింది.మంత్రివర్గ ఉపసంఘం పాతపింఛన్లపై కూడా సమీక్షించనుంది. దీనిలో భాగంగా ప్రస్తుతం పింఛన్ పొందుతున్నవారి అర్హత పత్రాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించనున్నారు. అలాగేవైకాపా హయాంలో తప్పుడు ధృవపత్రాలతో పింఛన్ పొందిన వారి పేర్లను తొలగించేఅవకాశం కూడా లేకపోలేదని వారుఅంటున్నారు.

రిటైర్డ్ అగ్రికల్చరల్ ప్రొఫెసర్ దేహదానం

విశాలాంధ్ర-కడప రూరల్ : కదిరి వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో పనిచేస్తూ రిటైర్డ్ శాస్త్రవేత్త డాక్టర్ పూదూరు నర సింహారెడ్డి(86) ఆదివారం తెల్లవారుజామున ఒంటిగం టకు ప్రొద్దుటూరు లోని ఆయన స్వగృహంలో కన్నుమూశారు. ఈయన తిరుపతి అగ్రికల్చరల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ గా పనిచేశారు. అలాగే కదిరి వ్యవసాయ పరిశోధనా కేంద్రం లో శాస్త్ర వేత్త గా పనిచేశారు. వేరుశనగ లో వేమన అనే వంగడాన్ని అభివృద్ధి చేయడంలో వారి బృందానికి నాయకత్వం వహించారు. ఈయన విర సం వరలక్ష్మి స్వయానా పెదనాన్న. ఆయన బ్రతికుం డగానే తన శరీరాన్ని దానం చేయాలని కుటుంబ సభ్యులకు చెప్పారు. రిమ్స్ హాస్పిటల్ కడపకు సాయంత్రం ఐదు గంటలకు శరీరాన్ని ఆయన భార్య లీలావతి అను మతితో అప్పగించారు. ఈసందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు వ్యక్తులు దేహదానం చేయడం అరుదైన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఓబులరెడ్డి, విర సం వరలక్ష్మి, పల్లవోలు రమణ, డాక్టర్ భాస్కర్, సృజ న శీనన్న, నాగార్జున రెడ్డి, ఐఐయస్ఎఫ్ వలరాజు, ప్రతాప్ రెడ్డి, శివశంకర్ రెడ్డి, శివరాం,అనాటమి డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ శారద పాల్గొన్నారు.

నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర - బద్వేలు : ఈనెల 23 సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా ఆవరణంలో కాంగ్రెస్ పార్టీ బద్వేల్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి హాజరవుతారన్నారు. జిల్లా అధ్యక్షురాలుగా పదవి చేపట్టిన తరువాత కడప జిల్లాలోని నియోజకవర్గస్థాయి విస్తృతస్థాయి సమా వేశాలు ఏర్పాటు చేయడంలో భాగంగా తొలిసారిగా బద్వేల్ నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అవలంబించవలసిన కార్యక్రమాల గురించి దిశా నిర్దేశం చేయ బడును. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్ రెడ్డి, గుర్రప్ప, గంగ య్య, సాంబయ్య, డేవిడ్, వెంకటసుబ్బయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

పరిపాలన అధికారి మృతి

విశాలాంధ్ర -రామసముద్రం : రామసము ద్రం మండల పరిషత్ పరిపాలన అధికారి రమణ ఆదివా రం గుండుపోటుతో మృతి చెందినట్లు కుటుం బ సభ్యులు తెలిపారు. కరోనాతో రమణ భార్య కుమారుడు మృతి చెందినట్లు వారు తెలిపారు. పరిపాలన అధి కారి రమణ మృతి పై మదనపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ భాష దిగ్భ్రాం తి వ్యక్తం చేశారు. మంచి అధికారులను కోల్పోవడం బాధాకరమని తెలిపారు పలమ నేరు ఎమ్మె ల్యే అమర్నాథ్ రెడ్డి మృతుడు స్వగ్రామం బైరెడ్డిపల్లి లో రమణ మృతదేహా నికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటిం చారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షు డు గౌని వారి విజయ్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చిన్న కొండూరు నారాయణరెడ్డి , కృష్ణంరాజు యాదవ్ మాజీ జెడ్పిటి శివశం కర్ శ్రద్ధాంజలి ఘటించిన వారిలో ఉన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పాండిచ్చేరి రాష్ట్రానికి చెందిన116 మద్యం బాటిళ్లను స్వాధీనంచేసుకొని కేసునమోదు చేసిన వ్యక్తిని ఆదివారం కమలాపురంకోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తిసదరు ముద్దాయికి వచ్చేనెల 7వ తేదీవరకురిమాండ్ విధించి నట్లు అర్బన్ సీఐ నరేష్‌బాబు తెలిపారు. తాడిపత్రికిచెందిన వ్యక్తి పాండిచ్చేరి నుండి అక్రమంగా మద్యం బాటిళ్లు తరలిస్తుండ డాన్ని గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు సీఐ వివరించారు.

నాస్కామ్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న మిట్స్

విశాలాంధ్ర– మదనపల్లె: మదనపల్లెలోని మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ & సైన్స్ (మిట్స్), నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్ (నాస్కామ్)తో అవగాహన ఒప్పంద కుదుర్చుకుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువ రాజ్ అన్నారు..ఈ సహకారం కళాశాల విద్యార్థులు మరియు అధ్యా పకులు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాల ద్వారా నైపుణ్యాన్ని పెంచడం లక్ష్యంగా ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆయన అన్నారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలో ఉచిత మరియు డీప్ స్కిల్లింగ్ కోర్సులతో సహా స్వల్పకాలిక అవగాహన మరియు నైపుణ్య సామర్థ్య అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడానికి ఈ ఒప్పందం ఉపయో గ పడుతుందని అన్నారు. డేటా సైంటిస్ట్, బిజినెస్ ఇంటెలిజెన్స్ అనలిస్ట్, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ అనలిస్ట్ మరియు మెషిన్ లెర్నింగ్ ఇంజనీర్ వంటి కీలకమైన డిజిటల్ టెక్ పాత్రలలో తమ నైపుణ్యాల ను ప్రదర్శిస్తున్నందున, నాస్కామ్ ధృవీకర ణలు విద్యార్థులకు చాలా విలువైనవిగా ఉంటాయని అన్నారు.

ఉపాధ్యాయుల మెడికల్ బిల్లులు త్వరగా ఆమోదించాలి

విశాలాంధ్ర – జమ్ములమడుగు : గత ఎనిమిది నెలలుగా ఉపాధ్యా యుల మెడికల్ బిల్లులు రిమ్స్ నందు పెండింగ్లో ఉన్నాయని వాటిని రిమ్స్ డాక్టర్లు త్వరగా ఆమోదించి పంపాలని ఉపాధ్యాయ రాష్ట్ర కమిటీ కన్వీనర్ కుండా భాస్కర్ తెలిపారు. ఆదివారం జమ్మల మడుగు రీజియన్ కార్యాలయంలో ఒక ప్రత్యేక సమావేశంలో కుండా భాస్కర్ మాట్లాడుతూ 50,000 రూపాయలు లోపు ఉన్న మెడికల్ బిల్లులు కడప రిమ్స్ కు పంపుతున్నామని అన్నారు.గత ఎనిమిది నెలలుగా పంపిన బిల్లులు ఇంత వరకు మంజూరు చేయలేదని, వాటిని త్వరితగతిన మంజూరు చేసే విధంగా రిమ్స్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం త్వరగా ఐఆర్ ప్రకటించాలని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ గురు కుమార్,రీజియన్ కన్వీనర్ ప్రతాప రెడ్డి, ప్రధానో పాధ్యాయులు రంగేశ్వర్ రెడ్డి ,జిల్లా సాంకేతిక కమిటీ కన్వీనర్ గౌస్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్ బాబు ,ఆర్గనైజింగ్ కార్యదర్శి శివరామిరెడ్డి, పాల్గొన్నారు.

కృష్ణానగర్‌లో భారీ చోరీ..

విశాలాంధ్ర–రాజంపేట: పట్టణ కేంద్రం కృష్ణానగర్ లోని శనివారం అర్ధరాత్రి ఓ ఇంటిలో భారీ చోరీ జరిగింది. పుల్లం పేట మండలం లోని కొత్తపల్లి లో ప్రభుత్వ ఉపాధ్యా యురాలుగా పనిచేస్తున్న ఇంద్రావతి, చిత్తూరు డిగ్రీ కళాశాలలో అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్న నాగరాజు దంపతులు తమ కుమారుడితో కలిసి బెడ్ రూమ్ లో నిద్రిస్తుండగా శనివారం అర్ధరాత్రి గుర్తుతెలియని ఆగంతకుడు ఇంట్లోకి చొరబడి గదిలోని తాళాలు తీసి బీరువాలో ఉన్న 20 తులాలు బంగారు, రూ రెండు లక్షలు నగదు అపహరిం చినట్లు బాధితులు తెలిపారు. ఈ మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని పట్టణ సీఐ యల్లం రాజు, ఎస్సైలు లక్ష్మీప్రసాద్, రెడ్డి లోకేష్, ఏఎస్ఐ వర్మ తదితర పోలీసు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. పోలీసు జాగిలాన్ని రంగంలోకి దింపి ఆదివారం ఉదయం నుంచి లోతైన దర్యాప్తు చేపడుతున్నారు.

ప్రజాదర్బార్‌కు పోటెత్తిన ప్రజలు

విశాలాంధ్ర–రాయచోటిటౌన్: రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం బోరెడ్డిగారిపల్లె లోని తమ నివాసం నందు నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు విశేష సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ....గతంలో ప్రజల సమస్యలు పరిష్కారం కాక ఎన్నో కష్టాలు, కన్నీళ్లతో కాలం వెలదీసిన బాధితులకు నేడు ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు.

మహమ్మద్ ప్రవక్త సూచించిన మార్గంలో నడవాలి

విశాలాంధ్ర– కడప కార్పొరేషన్ : ప్రపంచ మానవాళి ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సూచించిన మార్గంలో నడిచి పుణ్య కార్యాలు చేయాలని కడప మాజీ డిప్యూటీ మేయర్ ఆరిఫుల్లా పేర్కొన్నారు. ఆదివారం మిలా ద్ ఉన్ నబీ సందర్భంగా కడప నగరంలోని 28వ డివిజ న్లో గాజుల వీధిలో పఠాన్ అల్లా బకాష్ ఆధ్వర్యంలో భార్ మీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆరిఫ్ మాట్లాడుతూ ముస్లింలు తమ వంతుగా పేదలకు సహాయపడుతూ వారి కష్టసుఖాలలో ఉండాలని ప్రవక్త బోధించారన్నారు పేద ప్రజలకు ధనవంతులుగా ఉండేవారు తమ వంతుగా ఎప్పుడు సహాయపడుతూ ఉండాలని అలాగే ప్రవక్త సూచించిన మార్గంలో నడిచి పుణ్యకార్యాలు చేపట్టాలని ఆయన సూచించారు ప్రవక్త సూచించిన మార్గంలో నడవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మౌల్వి న్యామతుల్లా, అబ్దుల్లా, మొహమ్మద్ అలీ, సాదక్ ,షామీర్ తదితరులు పాల్గొన్నారు.

ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలు పంపిణీ

విశాలాంధ్ర – రైల్వేకోడూరు: నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలోని పొన్నాటివారిపల్లి పంచాయితీ గ్రామంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానంద రెడ్డి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అధ్వర్యంలో టిడిపి సీనియర్ నాయకులు పొన్నాటి వాసుదేవరెడ్డి బృందం ఇంటింటికీ వెళ్లి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేసి వారిలో చైతన్యం తీసుకు వచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ భారతి, డిజిటల్ అసిస్టెంట్ ప్రసాద్,వీఆర్ఓ హరి, సర్వేయర్ నారాయణ,కూటమి నాయకులు నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమల లడ్డు కల్తీకి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర– సిద్ధవటం : కలియుగ ప్రత్యక్ష దైవంగా భావించి దేశవ్యాప్తంగా భక్తులు ఎంతో భక్తితో నమ్మకంగా శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని స్వామివారి ప్రసాదంలో భాగంగా భక్తులు తండోపతండాలుగా క్యూ కడతారని ఆదివారం తన నివాసంలో తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు నరసింహారెడ్డి విలేకరుల సమా వేశంలో తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు లడ్డు తయారీ ఉపయోగించే గోవు నెయ్యి స్థానంలో వివిధ రకాల జంతువుల కొవ్వు వాడుతున్నట్లు వెలుపడిన నేపథ్యంలో దేశంలో ఈ విషయం సంచల నంగా మారిందని లడ్డు వ్యవహారం కల్తీ జరిగినట్టు ల్యాబ్ రిపోర్ట్ కూడా రావడం శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని వైసీపీ ప్రభుత్వంలో హిందూ దేవాలయాలపై అశుద్ర చూపారని వైసీపీకి చెందిన పెద్దలు అప్పటి టీటీడీ పాలకవర్గ సభ్యులను విడివిడిగా విచారిస్తే నిజాలు బయటపడతాయని మా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హిందూ మనోభావాలు దెబ్బతినకుండా పూర్తిగా విచారిస్తున్నారని కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి సన్నిధానంలో కూడా వైసిపి పార్టీ వారు భక్తులు స్వీకరించే లడ్డు ప్రసాదంలో కూడా అవినీతి చేశారం టే మిమ్మల్ని ఎవరు కూడా క్షమించరని ఆయన అన్నారు కల్తీ లడ్డు వ్యవహారంపై గల్లి నుండి ఢిల్లీ వరకు అన్ని పార్టీ ప్రజా ప్రతినిధులు వైసిపి పార్టీపై సీరియస్ గా ఉన్నారని జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో తిరుమల తిరుపతి కొండలో ఇంత ఇంతటి పాపానికి వడగడతారని ఎవరు ఊహించలేరని కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి మిమ్మల్ని ఎప్పటికీ క్షమించదని ఆయన అన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

(మొదటి పేజీ తరువాయి) పది లక్షల వరకు రుణాలు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పడిన నూతన జిల్లాలలో ప్రతి శాఖకు ప్రభుత్వ భవనాలు నిర్మించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం నూతన జిల్లాలలో ప్రభుత్వ భవనాలు లేక ఉద్యోగులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కొత్త జిల్లాలలో అన్ని శాఖలకు ప్రభుత్వ భవనాలు నిర్మించడం జరుగుతుందన్నారు. మన ప్రాంతంలో వర్షపాతం తక్కువ పడడంతో నీటిమట్టం తగ్గిపోయి ఎన్ని బోర్లు వేసినా నీరు పడడం లేదన్నారు. దీంతో గ్రామాలలో నీటి సమస్య తీర్చేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. అర్హులందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా రాయచోటి నియోజక వర్గంలోని ఆరు మండలాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో ఎన్టీఆర్ కాలనీలు నిర్మించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో భూ ఆక్రమణలు జరిగాయని అవన్నీ తిరిగి స్వాధీనం చేసుకొని పేదలకు పంచడం జరుగుతుందన్నారు. మన ప్రాంతవాసులు చాలామంది జీవనాధారం కోసం కువైట్, సౌదీ లాంటి ఇతర ప్రాంతాలకు వెళ్లి అక్కడ నా నా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అలాంటి వారి సమస్యలన్నీ పరిష్కరించేందుకు మన ప్రాంతంలో వివిధ ఫ్యాక్టరీలు పరిశ్రమలు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు రైతుల కోరిక మేరకు అవసరమైన ప్రాంతాలలో సబ్ స్టేషన్లు ఏర్పాటు చేసి రైతుల కరెంటు సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో రాయచోటి నియోజక వర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడం జరుగుతుందని ఇందుకు ప్రతి ఒక్కరు తమకు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు రాయచోటి పట్టణంలోని పాత బస్టాండ్ నందు నూతనంగా నిర్మించిన అన్న క్యాంటీన్‌ను ప్రారంభించడం జరుగుతుంది. మధ్యాహ్నం 1:00 గంటలకు మహావిష్ణు దేవాలయం గుడి నూతన రోడ్డు ప్రారంభోత్సవం, అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు రామాపురం మండలం, గువ్వల చెరువు నందు "ఇది మంచి ప్రభుత్వం"ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుంది. ఈ కార్యక్రమాలకు జిల్లాలోని వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు హాజరు కావడం జరుగుతుంది. కావున పట్టణంలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు కార్యక్రమాలకు హాజరై విస్తృత కవరేజ్ చేయవలసిందిగా కోరడమైనది.

అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

విశాలాంధ్ర– మదనపల్లి : మదనపల్లెలో ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు మాత్రం హత్య చేశా రని ఆరోపించారు. మదనపల్లె తాలూకా పోలీసుల కథనం మేరకు.. నిమ్మనపల్లె మండలంలోని రాచవేటివారి పల్లె పంచాయ తీ, ఆచార్లపల్లెకు చెందిన వెంకటేష్ సుజాత దంపతుల కుమారుడు కప్పల జయపాల్ (27) కు తల్లి రెండు రోజుల క్రితం రూ.10 వేలు చేతికిచ్చి మదనపల్లెలోని కమ్మి వ్యాపారికి అచ్చి ఉన్న అప్పు చెల్లించి రావాలని చెప్పింది. డబ్బు తీసుకుని మదనపల్లె చేరుకున్న జయపాల్ కొందరు యువకుల తో కలిసి బసినికొండ లోని ముంబై టు చెన్నై జాతీయ రహదారి వద్దకు వెళ్లాడు. అక్కడ వారి మధ్య ఏమి జరిగిందో ఏమో నిమ్మనపల్లె రోడ్డు సర్కిల్లోని ఓ వ్యవసాయ బావిలో అనుమానాస్పదంగా మృతి చెంది శవమై కనిపించాడు. ఆదివారం మృతదేహం నీళ్లలో తేలడంతో స్థానికులు పోలీసులకు సమాచా రం అందించారు. విషయం తెలుసుకున్న మృతుని కుటుంబీకులు ఘటన స్థలం వద్దకు చేరుకొని బోరున విలపించారు. జయపాల్ ను ఎవరో కొట్టి చంపి బావిలో పడేసి ఆత్మహత్యగా చిత్రీకరించారని ఆరోపించారు. కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ బోధనాస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా హత్యా, ఆత్మహత్య అన్నది తేలాల్సి ఉంది.

లారీ డ్రైవర్ మృతి

విశాలాంధ్ర –కడప : శనివారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో ఒక లారీ రాయచోటి వైపు నుండి కడప వైపుకు వస్తూ గువ్వల చెరువు ఘాటు మొదటి మలు పు వద్ద తిరగబడి అందులోని ఒక డ్రైవరు, ఒక క్లీనర్ క్యాబిన్ నందు ఇరుక్కు న్నారని సమాచారం అందుకున్న వెంటనే జిల్లా సహా య అగ్నిమాపక అధికారి బసిరెడ్డి కడప అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని అందులో చిక్కుకొని ఉన్న క్లీనర్ను (రాజన్) మరియు డ్రైవర్ను హైడ్రాలిక్ కట్టర్ మరియు స్ప్రెడర్ సహాయంతో బయటకు తీయడమైనది. దురదృష్టవశాత్తు డ్రైవరు అప్పటికే చనిపోయినట్లు గుర్తించారు.

నీటి సమస్య పరిష్కరిస్తాం: మంత్రి

విశాలాంధ్ర–రాయచోటిటౌన్: రాయచోటి మండలం, దిగువ అబ్బవరం గ్రామంలో నీటి సమస్య అధికంగా ఉందని ఆదివారం ఆ గ్రామానికి చెందిన పలువురు మహిళలు మంత్రివర్యుల దృష్టికి తెచ్చారు. నీటి సమస్యపై వెంటనే స్పందించిన మంత్రి వర్యులు అప్పటికప్పుడే సంబంధిత అధి కారులతో మాట్లాడి దిగువ అబ్బవరం గ్రామంలో నీటి ఎద్దడి అధికంగా ఉందని ఈ సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిం చాలని మంత్రివర్యులు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు కు సూచించడం జరిగింది.

రెండు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

విశాలాంధ్ర - సుండుపల్లి : మండల కేంద్రంలో డంక్ అండ్ డ్రైవ్ రెండు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలను నడపరాదని, వాహనదారులు హెల్మెట్ తో పాటు లైసెన్సు, ఆర్ సి తప్పక కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడిపేటప్పుడు ఏదైనా ప్రమాదాలు జరిగితే తమ కుటుంబం అనాధలు అవుతారని, ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించ కూడదని వాహనాలను నడపద్దని హెచ్చరించారు.

తిరుపతి లడ్డు కల్తీ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర -బద్వేలు : స్థానిక జనసేన కార్యాలయం లో ఆదివారం జరిగిన విలేఖరుల సమావేశంలో బద్వేల్ నియోజకవర్గం సమన్వయకర్త బసివి రమేష్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో అతిపెద్ద దేవస్థానం శ్రీ ఏడుకొండల స్వామి తిరుపతి తిరుమల వెంకటేశ్వర స్వామి గుడిలో ఎంతో పవిత్రమైన ప్రసాదం వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదాన్ని జంతువుల కొవ్వు చేప నూనె వినియోగించి అపవిత్రం చేసిన గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో అపవిత్రం చేసిన దుర్మార్గు లు వైఎస్ఆర్సిపి నాయకులు వాళ్ళ టీటీడీ బోర్డు చైర్మన్ ఇవి సుబ్బారెడ్డి ధర్మారెడ్డి కరుణాకర్ రెడ్డి జగన్మోహన్ రెడ్డిని వాళ్ల మాజీ మంత్రి వర్గం హిందువుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన ఈ దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని ఇంతటి నీచ్యానికి ఒడి కట్టిన ఈ పాపిష్టులను వదిలిపెట్టకూడదని బద్వేల్ నియోజకవర్గం జనసేన పార్టీ తరపున బసవి రమేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి వెంకట సుబ్బయ్య అనిల్ కుమార్, తరుణ్ పాల్గొన్నారు.

లారీ, బైక్ ఢీ - వ్యక్తికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : ఆదివారం ఉదయం 8 గంటలకు పోరుమామిళ్ల మండ లం మలకతువ మలు పు వద్ద కొమరోలు నుండి పోరుమామిళ్ల వైపు వస్తున్న లారీ డ్రైవర్ ఇసాన్, తండ్రి సమరు,రాజస్థాన్ రాష్ట్రం అజాగ్రత్తగా,అతివేగంగా వాహ నంను నడిపి ఎదురుగా బైక్ పై వస్తున్న షేక్ మాలిక్ బాష, తండ్రి కరిముల్లా, పోరుమామిళ్ల టౌన్ ను డీ కొట్టగా, రోడ్ పై క్రింద పడి తలపై , కుడి మోకాలు, కుడి మో చేయికి తీవ్ర గాయాలు కావడంతో పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్ళి, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ కు తరలించారు. గాయపడిన వ్యక్తి తం డ్రి కరిముల్లా పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ కి వచ్చి ఇవ్వగా పోరుమామిళ్ల ఎస్ఐ కొండారెడ్డి కేసు నమోదు చేశారు.

.. రూ.36లక్షలు చోరీ

(మొదటి పేజీ తరువాయి) అలారం మోగడంతో బ్యాంక్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులు ఫిర్యాదు చేశారు సిఐ కృష్ణంరాజు నాయక్ ఎస్ఐ శివ ప్రసాద్ చోరీ జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలిం చారు. ఈ మేరకు స్టేట్ బ్యాంక్ మేనేజర్ జగదీష్ ఫిర్యాదు మేర కు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వాహనాల తనిఖీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ కొం డారెడ్డిలు తమ సిబ్బం దితో ఆది వారం వాహనాల తనిఖీ చేపట్టారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్, పోరుమామిళ్ల వద్ద వచ్చు పోవు వాహ నాలను ఆపి వాహనదారుల నుండి వాహనానికి సంబం ధించిన సరైన పత్రాలను తనిఖీ చేశారు. పత్రాలు లేని వాహనదారుల కు జరిమానా విధించారు. ఈ కార్యక్ర మంలో హెడ్ కాని స్టేబుల్ దుర్గామోహన్, పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ బాటలో..చంద్రన్న పాలన

నాడు ఎన్టీఆర్ అభివృద్ధి పునాదులే నేటి ప్రగతికి బాటలు-చంద్రన్న సంక్షేమంతో కోట్లాది కుటుంబాల్లో వెలుగులు

100 రోజుల్లో అభివృద్ధిని పరుగులు పెట్టించి ఇది మంచి ప్రభుత్వంగా కార్యక్రమాలు నిర్వహణ - 'విశాలాంధ్ర'తో.. రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి



విశాలాంధ్ర -రాజంపేట: దేశ రాజకీయ చరిత్రలో అభి వృద్ధి, సంక్షేమం పదాలకు నిర్వచ నం మరపురాని మహనీయుడు ఎన్టీఆర్ అయితే, అంతకుమించి సంక్షేమ ఫలాలను రాజకీయాలక తీతంగా ప్రతి ఒక్కరికి అందించి, దేశ చరిత్రలోనే మునుపెన్నడూ ఎవరూ చేయని విధంగా చేసి చూపిస్తున్న సమర్థవంతమైన విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని చెప్పడంలో సందేహం లేదు. ఎన్టీఆర్ కుటుంబం నుంచి రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చు కొని, పాలనలో మామను మించిన అల్లుడుగా అన్ని వర్గాల ప్రజలు నుంచి ప్రశంసలు అందుకుంటూ దేశ రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని నిలుపుకున్నారు. నాటి ఎన్టీఆర్ చేసి చూపిన అభివృద్ధి, నేటి ఏపీ పురోభివృద్ధికి పునాది రాయిగా నిలిస్తే.. నేటి కూటమి ప్రభుత్వంలో 100 రోజుల్లో చంద్రన్న చేస్తున్న అభివృద్ధి. సంక్షేమం కోట్లాది కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నాయి. అభివృద్ధిలో రాష్ట్రాన్ని చంద్రన్న పరుగులు పెట్టిస్తారనే, నమ్మకంతోనే మళ్లీ సీఎంగా చంద్రబాబు అవసరం ఉందని ప్రజలు భావించి తెలుగుదేశం పార్టీకి భారీ విజయా న్ని అందించారు. బాదుడే.. బాదుడు, బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ, యువ గళం, ప్రజా సంకల్ప యాత్ర నుండి రా.. కదలిరా.. వరకు చంద్రన్న తో, నారా లోకేష్ తో వేసిన ప్రతి అడుగు మర్చిపోలేని జ్ఞాపకాలు. రాజంపేట నుండి అమరా వతి వరకు పార్టీ పిలుపుతో ప్రతి పోరాటంలో భాగస్వామిగా ఉండటం నా అదృ ష్టం. అధినేతపై తమకున్న అభిమానాన్ని చాటుకునేందుకు పార్టీ కష్టకాలం నుండి ప్రారంభమైన ఈ ప్రజా జీవితం కడవరకు చంద్రబాబు తోనే. పదవులు ఎప్పటికీ శాశ్వతం కావు, పార్టీ మాత్రమే శాశ్వతం. నాడు, నేడు, రేపు అధినేత అభిమానిగా నారా లోకేష్ వెంటే నడుస్తూ, పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యం. కూట మి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజుల్లో చేసిన అభివృద్ధి. సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడమే తనపై ఉన్న బాధ్యత అంటున్న రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజుతో విశాలాంధ్ర ప్రత్యేక ఇంటర్వ్యూ...

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు మరణం తర్వాత రాష్ట్ర ప్రజల పరిస్థితిని అంచనావేసి, చేలించిన చంద్రన్న రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడంతో పాటు నేను మీ ఇంటికి పెద్ద కొడుకుగా ఉన్నాను అనే భరోసా కల్పిస్తూ ఒక సంకల్ప బలంతోనే ఒక్కడిగా నిలబడ్డారని రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలిపారు. చంద్రన్న దృఢ నిశ్చయం, సంకల్పబలం రాష్ట్ర భవిష్యత్తు కోసం ఆయన చేస్తున్న ఆలోచన, స్ఫూర్తితోనే ఆయనతో ప్రయాణం ప్రారంభించినట్లు గుర్తు చేశారు. చంద్రన్న పై ఉన్న ప్రత్యేక అభిమానంతోనే ఆయన తోనే ఉండాలని నిర్ణ యిం చుకు ని అధినేత ఇచ్చే ప్రతి పిలు పు, పార్టీ కార్యక్రమాల్లో భాగస్వా ములు అవుతున్నట్లు తెలిపారు.

చంద్రన్న అభిమానం ఉంటే చాలు: ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తూ, అహర్ని శలు పనిచేస్తున్న చంద్రన్న అభిమానం తనకు ఉంటే చాలని పార్లమెంట్ అధ్యక్షులు జగన్ రాజు అన్నారు. తన స్వయం శక్తితో ఎంతో ఎత్తుకు ఎదిగినా, అందరిని ఎప్పుడూ ఆప్యాయంగా ఆయన పలకరింపు జన్మజన్మలకు గుర్తుండిపోతుందన్నారు. పదవులను ఆశించకుండా చంద్రన్న కోసమే స్వచ్ఛందంగా పనిచేస్తున్నట్లు తెలిపా రు. 2024 ఎన్నికల సందర్భంలో తన పేరును రాజంపేట నియోజకవర్గానికి పరిశీ లన జరపగా కొన్ని అనివార్య పరిస్థితుల కారణంగా అవకాశం చేజారినప్పటికీ చంద్రన్న ను సీఎం చేయడమే లక్ష్యంగా ఎన్నికల్లో పనిచేసినట్లు గుర్తు చేశారు. పదవులు ఎప్పుడూ శాశ్వతం కాదంటున్న ఆయన, పార్టీ నే ఎప్పటికీ శాశ్వతంగా నిలుస్తుందని గట్టిగా నమ్ముతున్నట్లు తెలిపారు. అధినేత కోసం ఎంతటి కష్టానైనా, నష్టాన్ని అయిన భరిస్తామంటున్న ఆయన, పార్టీ జెండా భుజం మీద ఉంటే ఆ అనుభూతి వెలకట్టలేనిది అన్నారు. ఏనాడు పార్టీ పదవులను ఆశించలేదన్న ఆయన చంద్రన్న ను ముఖ్యమంత్రిగా అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడు చూడడమే అంతిమ లక్ష్యమన్నారు.

ప్రజల జీవనానికి భరోసా కల్పిస్తూ : ప్రజల జీవనానికి భరోసా కల్పిస్తూ.. సంక్షేమానికి రథసారధిగా నిలుస్తూ..నిరుపేద, బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల జీవన ప్రమాణాలను గణనీయంగా పెంచడంలో చంద్రన్న చూపిన ముందుచూపు వారి జీవనానికి ఎంతో భరోసాను కల్పించిందన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న నాటి నుండి రాష్ట్రంలోని అన్ని వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడుతున్న నేత చంద్రబాబు మాత్రమేనన్నారు. ఎన్నికల సమయంలో చెప్పిన ప్రతి మాట, ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి చూపిస్తున్న ఒకే ఒక్క ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రమే అని గుర్తు చేశారు. ఈ ఐదు సంవత్సరాల చంద్రన్న పాలనలో రాష్ట్ర ప్రజల జీవితాల్లో ఎంతో మార్పు వస్తుందన్నారు. .గత పాలకుల అస్తవ్యస్త విధానా లతో పూర్తి అంధకారంలోకి వెళ్లిన ఏపీని తిరిగి గాడిలోకి పెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమించడం జరుగుతోందన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వం-మంచి ప్రభుత్వం

విశాలాంధ్ర- సుండుపల్లి: మండల వ్యాప్తంగా గడప గడపకు ప్రభుత్వం మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని యర్రపురెడ్డి శివరాంరెడ్డి,తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు,శివరాం నాయుడు,మాలేపాటి సురేష్ నాయుడు,తోపాటు కూటమి నాయకులు ఆ ఆయా పరిధిలోని గ్రామాలలో మండల కేంద్రంలో నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యంగా రాష్ట్రంలో 100 రోజుల పాలన పూర్తయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని ఇంటి గడప గడప కు తీసుకెల్లి ఇప్పటి వరకు అందించిన ఫలాలు గురించి వివరిస్తూ ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు జనసేన తెలుగుదేశం బీజేపీ ఉమ్మడి పార్టీల శ్రేణులు, నాయకులతో కలిసి చేపట్టిన కూటమి ప్రభుత్వం ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు నాయుడు,రాజంపేట అసెంబ్లీ పార్లమెంట్ నియోజకవర్గ జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్,శివరామ నాయుడు, ఎంపీడీఓ రామచంద్ర,ఈ ఓ పి ఆర్ డి సురేష్ బాబు,పంచాయతీ సెక్రటరీ సురేష్ బాబు,రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ రామ జగదీష్, తెలుగుదేశం నాయకులు శివరామ్ నాయుడు,మేకల మహబూబ్ భాష,ఆనంద రెడ్డి, జనసేన మహిళా నాయకురాలు రెడ్డిరాణి,ఎన్డీయే కూటమి నేతలు,జనసైనికులు, అధికారులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్లు అరెస్ట్

విశాలాంధ్ర - సుండుపల్లి : మండల పరిధిలోని ఎర్రమనేనిపాలెం పంచాయితీ ఎర్రమనేని పాలెం దక్షిణ భాగాన పేకాట నిర్వహిస్తున్నట్లు పక్కా సమాచారం మేరకు ఎస్సై ముత్యాల శ్రీనివాసులు తోపాటు పోలీస్ సిబ్బంది,పేకాట స్థావరంపై దాడి చేసి ఏడు మంది పేకాటరాయులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 16,600 రూపాయలను నగదు స్వాధీనపరుచుకున్నారు. వారిపై కేసు నమోదు ఎస్సై ముత్యాల శ్రీనివాసులు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర- సిద్ధవటం : మండల కేంద్ర మైన సిద్ధవటం జిల్లా పరిషత్ హైస్కూల్లో ఆదివారం కృష్ణ కార్తీక్ హాస్పిటల్ యాజమాన్యం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బి కృష్ణ కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ గ్యాస్ట్రో మరియు లివర్ సమస్యలతో బాధపడే వారికి ఉచితంగా వైద్య సేవలు అందించి మందులు పంపిణీ చేశామని పేషెంట్లు వివిధ సమస్యలతో బాధపడేవారు87 మంది పేషెంట్లు వైద్యం తీసుకున్నారని ఎక్కువగా గ్యాస్ట్రో సమస్యలపై అనేక మంది వచ్చారని మా వైద్యశాలలో ఎండోస్కోపి, కళ్ళు నొప్పి,పొట్ట ఉబ్బరం లివర్, జీర్ణకోశ వ్యాధులు మద్యం సేవించిన వారికి వచ్చే వ్యాధులపై వైద్య సేవలు అందించబడునని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి కృష్ణ కార్తీక్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్ఎంపీ వైద్యులు డాక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు.

మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా: మంత్రి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : లక్కిరెడ్డిపల్లె మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బి. ఎర్రగుడి పంచాయతీలోని బిపి నాగిరెడ్డిపల్లి గ్రామాలలో సుడిగాలి పర్యటన చేసి ప్రజల సమస్యలపై ఆరాదీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లె మండలానికి ప్రత్యేక నిధులు కేటాయించి మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు. పాలెం గొల్లపల్లి బి.ఎర్రగుడి, చెంచర్లపల్లి గ్రామాలకు రోడ్లు ఏర్పాటు చేస్తామని, త్రాగునీరు సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు చేపడతామన్నారు. ప్రజలు సమస్యలు తమ దృష్టికి తేవాలని ఆయన అన్నారు. ఈ ఏడాది మండలంలో కరువు నెలకొన్నదని కరువుపై ప్రత్యేక చర్యలు చేపట్టి రైతులకు న్యాయం చేస్తామన్నారు. అనంతరం వెంకట రమణ కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఐఐసీ మాజీ చైర్మన్ ఎర్రగుడి చంద్రశేఖర్ రెడ్డి, మండల యువ నాయకుడు మాజీ ఎంపీటీసీ యనమల మదనమోహన్, షేక్ ఆరిఫ్, వెంకటరమణ, జెకె రెడ్డి, దళిత వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

(మొదటి పేజీ తరువాయి) ముందుంటానని చెప్పారు. చంద్రన్న కానుక పథకం లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని హితవు పలికారు. స్కిల్ డెవలప్మెంట్ క్రింద ట్రైనింగ్ కూడా ఇప్పించడం జరుగుతుందని చెప్పారు. అందరికీ ఇళ్లు, ఇళ్ళ స్థలాలు ఇప్పిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారన్నారు. స్టేట్ జాయింట్ సెక్రటరీ హరిక్రిష్ణ, జిల్లా అధ్యక్షుడు లక్ష్మీ రెడ్డి, సిటి ప్రెసిడెంట్ జి ఏ సలీం, జిల్లా కార్యదర్శి బహుద్దీన్ మాట్లాడుతూ తమ అసోసియేషన్ స్థాపించి 5 సంవత్సరాలు అయిందని అప్పటి నుంచి ఎవరికీ ఏ సమస్య వచ్చినా ఆర్థికంగా చేశామని చెప్పారు. తాము స్కిల్ డెవలప్మెంట్ క్రింద ట్రైనింగ్ కోసం అప్లై చేశామని, అయితే అంతలో ఎన్నికల కోడ్ రావడంతో నిలిచి పోయిందని చెప్పారు. కాబట్టి ఈ ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని వారు ఎమ్మెల్యే ను కోరారు. ఈ సమావేశంలో సిటి సెక్రటరీ మురళి,ట్రెజరర్ నాగ మునెయ్యి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కడప నగరం అమ్మవారిశాల వద్ద గల వాసవి కళ్యాణ మండపం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి, పాల్గొని అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం నగరంలోనీ 21 వ డివిజన్ యర్రముక్కపల్లె బాల వికాస్ స్కూల్ నుండి ఐ ఫైవ్ బాబు ఆధ్వర్యంలో మంచి పాలనకు 100 రోజులు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం లో పాల్గొని ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు ప్రజలకు వివరించారు.

అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు:ఎస్ఐ

విశాలాంధ్ర -మైలవరం: గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటా మని మైలవరం స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం మైలవరం సబ్ ఇన్స్పెక్టర్గా బాధ్య తలు స్వీకరిం చారు. ఈ సందర్భం గా సబ్ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాలపై అలాగే ఫ్యాక్షన్ నిర్మూలనపై కూడ ప్రజల సహకారం తో గ్రామాలలో శాంతి నెలకొల్పడానికి కృషి చేస్తామని అన్నారు. రౌడీ షీటర్ల కదలికలపై నిఘా ఉంటుందని గ్రామాలలో గొడవలకు దిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాలలో అనుమాన స్పందంగా ఎవరైనా సంచరిస్తుంటే నేరుగా తనకు ఎ సమయంలోనైనా చరవాణి ద్వారా సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఇచ్చిన సమాచారాన్ని గొప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.

టీడీపీ నాయకులకు మంత్రి పరామర్శ

విశాలాంధ్ర-సంబేపల్లి : సంబేపల్లి మండలం, సంబేపల్లి టౌన్ కు చెందిన టీడీపీ నాయకులు విష్ణువర్ధన్ రాజు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడ దంతో ఆదివారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విష్ణు వర్ధన్ రాజు ను తమ ఇంటికి వెళ్లి పరామర్శించారు. విష్ణువర్ధన్ రాజు ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలని మంత్రివర్యులు ఆయనకు సూచించారు అలాగే వారి కుటుంబానికి అండగా ఉంటాం అని హామీ ఇచ్చారు వెంటనే ,సంబేపల్లి మండలం, దేవపట్ల ఆవులవాండ్ల పల్లెలో అనారోగ్యంతో బాధపడుతున్న మల్లు భాస్కర్ రెడ్డిని కూడ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరామర్శిం చారు. మల్లు భాస్కర్ రెడ్డి పార్టీ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనేవారిని ఆయన అనారోగ్యానికి గురి కావడం చాలా బాధాకరంగా ఉందన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని పార్టీ నుండి రావాల్సిన సదుపాయాలను ఎప్పటికప్పుడు అందే విధంగా తోడ్పాటును అందిస్తాం అని టీడీపీ పార్టీ కార్యకర్తల పార్టీ అని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడు కుంటాం అని మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు మరియు యువ నాయకులు రాష్ట్ర మంత్రి శ్రీ నారా లోకేష్ ఎప్పటికప్పుడు కార్యకర్తల సంక్షేమం కోసం పాటు పడతారు అని వారు పేర్కొన్నారు.ఽ ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జిగా పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : నంద్యాల జిల్లా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇన్చార్జిగా పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ను నియమించారు. ఆ మేరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం విజయవాడలోని ఆంధ్ర రత్న భవన్లో రాష్ట్రంలోని జిల్లా పార్టీ ఇన్చార్జిలతో ప్రత్యేకంగా ఏపీసీసీ చీఫ్ షర్మిల రెడ్డి నేతృత్వంలో కీలక భేటీ జరిగింది. ఈ భేటీలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ పఠాన్మహమ్మధలి ఖాన్ పాల్గొన్నారు. ఈ భేటీలో అన్ని జిల్లాల పార్టీ ఇన్చార్జిలకు కీలక ఆదేశాలు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో బలోపేతానికి కష్టపడి పని చేయాలని ఆదేశించారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు కిందిస్థాయి నుండి నిర్మాణం జరిగేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు . పార్టీలోని పదవులు , ఇతర స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్న అనుభవజ్ఞులు, నాయకులు, అంకితభావంతో పనిచేసే కార్యకర్తలకు ఇచ్చి సముచిత ప్రాతినిధ్యం కల్పిస్తామ న్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకువచ్చేందుకు అవసరమైన ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని ఇన్చార్జిలు ఆదేశించారు. అంతేకాకుండా పార్టీని బలోపేతం చేసే దిశగా వేసే ప్రతి అడుగు, తీసుకునే చర్యలను జాగ్రత్తగా చేపట్టాలన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల విశ్వాసం కలిగేలా జిల్లాలోని పార్టీ అధ్యక్షులు, నగర, పట్టణ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలతో కలిసి సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. అలాగే పార్టీ సంస్థాగత సమస్యలను నివృత్తి చేసే విషయంలో ఏకాగ్రత వహించాలని పేర్కొన్నారు.

నేడు మదనపల్లె పర్యటనకు మంత్రి రామానాయుడు

- జయప్రదం చేయాలని శ్రీరామ్ చినబాబు పిలుపు

విశాలాంధ్ర-మదనపల్లె : రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు హంద్రీ-నీవా కాలువ పరిశీలనలో భాగంగా నేడు అనగా సోమవారం మదన పల్లికి విచ్చేయ నున్నారని, కావున మంత్రి పర్యటనను తెలుగుదేశం పార్టీ శ్రేణులు జయప్రదం చేయాలని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం నీరుగట్టువారి పల్లెలోని తన స్వగృహం నందు ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మంత్రి పర్యటన వివ రాలను వెల్లడించారు.శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ రాయలసీమ ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హంద్రీ-నీవా స్థితిగతులు పరిశీలించాలని మంత్రి రామా నాయుడుని ఆదేశించారన్నారు. ఇందులో భాగంగా కర్నూలు జిల్లా డోన్ నుండి ఆయన కాలువను పరిశీలిస్తూ ఆదివారం రాత్రి హార్సిలీహిల్స్ నందు బస చేసి సోమవారం ఉదయం 8 గంటలకు కురబలకోట మండలం దొమ్మన్న బావి వద్ద హంద్రీనీవా కాలువ పరిశీలన,9-10 గంటల మధ్యలో మదనపల్లి చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పరిశీలన ఉంటుం దన్నారు.చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ పూర్తి కాకపోవ డానికి వైసిపి ప్రభుత్వమే కారణ మని, చిప్పిలి స్టోరేజ్ నీళ్లను పుంగ నూరుకి మళ్లించిన పాపం పెద్దిరెడ్డి దేన న్నారు.కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే సూపర్ సిక్సులో సగం పథకాలను చిత్తశుద్ధితో అమలు చేశామ న్నారు.త్వరలోనే అన్ని పథకాలను అమలు చేస్తామని స్పష్టం చేశారు.తిరుమల పవిత్రతకు ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి మచ్చ తీసుకొచ్చారని,శ్రీవారి ప్రసాదం లో జంతువులు కొవ్వును కలిపి భక్తుల మనోభావాలను దెబ్బతీశారని విమర్శించారు.కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనిస్తోం దని ఆయన స్పష్టం చేశారు.ఈ సమా వేశంలో జిల్లా పార్లమెంట్ జనరల్ సెక్రటరీ దొరస్వామి నాయుడు, రాటకొండ సోమశేఖర్,రేగడి ప్రసాద్ కుమార్, మహబూబ్ ఖాన్,ఎ హెడెం నాగరాజు,బండి అమర, శ్రీరాములు, హెటల్ శంకర,రెడ్డి ప్రసాద్, మల్లికార్జున,అమ్మినేని కృష్ణమ నాయుడు,సంద్ర రెడ్డప్ప నాయుడు,పసుపులేటి వరప్రసాద్,పోలాశెట్టి వెంకట రమణ మరియు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక తాత్కాలిక రద్దు

విశాలాంధ్ర-రాయచోటి: "ఇది మంచి ప్రభుత్వం - ప్రజా దర్బార్ కార్యక్ర మం" నేపథ్యంలో ఈ నెల 23న సోమ వారం జరగబోయే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్ర మాన్ని తాత్కాలి కంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారు లంద రూ ప్రజాదర్బార్ కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నందున ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లుగా ఆ ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి ఫిర్యాదులను సమర్పించేందుకు జిల్లా కలెక్టరేట్కు రావద్దని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

గంగమ్మ తల్లికి ఘనంగా బోనాలు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ తల్లికి ఆదివారం బోనాలు ఘనంగా నిర్వ హించారు. అనంతపురం,చౌటపల్లి కొత్తపల్లి, హరిజనవాడ, గుడ్లవారిపల్లి గ్రామ ప్రజలు ఆదివారం అమ్మవారికి అత్యంత వైభవంగా బోనాలు నిర్వహించారు.అమ్మవారిని ప్రత్యేక అలంకారం నిర్వహించి ఘనంగా పూజలు నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి మారుతి ప్రసాద్ చైర్మన్ మురికినాటి రెడ్డయ్యలు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు.అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి బోనాలు సమర్పించారు.

ఆక్రమణలకు గురైన భూములను సర్వే చేసిన అధికారులు

విశాలాంధ్ర-పీలేరు:- గ్రామ పంచాయతీ పరిధిలోని ఆక్రమణకు గురైన చెరువులను రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు ఆదివారం సర్వే చేశారు.చెరువులు,కుంటలు ఆక్రమణ లకు గురైనట్లు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సూచనల మేరకు తహసిల్దార్ భీమేశ్వరరావు ఆదేశాలతో జీవన చెరువు సర్వే నెంబర్ 30 లో 27. 17 ఎకరాలు ఒడ్డుకుంట లో 1.14 ఎకరాలు చెరువు భూమి విస్తీర్ణాన్ని సర్వే నిర్వహించి ఆక్రమ ణకు గురైన నివేదిక మండల తహసీల్దార్ కు అందజేయనున్నట్లు సర్వే నిర్వహించిన అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ ఎత్తి రాజులు మండల సర్వేయర్ హరికృష్ణ వీఆర్వో ఎర్రయ్య విలేజ్ సర్వే చంద్రశేఖర్ రెడ్డి తోపాటు రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

చెరువుకు నీళ్లిచ్చి రైతులను ఆదుకోండి : మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి

విశాలాంధ్ర -చెన్నూరు : మండలంలోని కొండపేట గ్రామంలో ఉన్న చెరువుకు నీళ్లు అందించి రైతులను ఆదుకోవాలని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డిని కొండపేట మాజీ సర్పంచ్ మన్నే మోహన్ రెడ్డి, సుధాకర్ రెడ్డిలు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైదుకూరు కేసీ కెనాల్లుండా కొండపేట చెరువుకు నీళ్లు వస్తాయి అని, కానీ ఈ ఏడాది నదులలో నీళ్లు పుష్కలంగా ఉన్న కేసీ కెనాల్ కు నీళ్లు వస్తున్నా చెరువుకు మాత్రం నీళ్లు వదల వదలలేదని పేర్కొన్నారు. మైదుకూరు కేసీ కెనాల్ ను కొండపేట కాలువ అనే పిలిచేవారని ఈరోజు ఆ కొండపేట చెరువుకే నీళ్లు వదల్లేదని పేర్కొన్నారు. చెరువు కింద దాదాపుగా 200 ఎకరాలు సాగు భూమి ఉందని బోర్లలో ఉన్న నీళ్లు కూడా కొద్దికొద్దిగా వచ్చి పొలాలకు నీళ్లు సక్రమంగా అందడం లేదని వారు పేర్కొన్నారు. కావున రైతుల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కె సి కెనాల్ డి ఈ గారితో మాట్లాడి నీళ్లు వచ్చేలా చూడాలని ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డిని కోరామని తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే కేసీ కెనాల్ అధికారులతో మాట్లాడి నీళ్లు వచ్చేలా చూస్తానని పేర్కొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపేట రైతులు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షమమే ప్రభుత్వ లక్ష్యం :సుగవాసి సుబ్రమణ్యం

విశాలాంధ్ర- వీరబల్లి: పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షమమే కూటమి ప్రభుత్వం లక్షమని రాజంపేట టిడిపి నియోజకవర్గ నాయకుడు సుగవాసి సుబ్రమణ్యం పేర్కొన్నారు. ఆదివారం వీరబల్లి మండలంలోని పెదివీడు రెడ్డివారిపల్లి హైస్కూల్లో మండల టిడిపి నాయకులు తాటిగుట్ల శ్రీదర్ రెడ్డి, సురేంద్రారెడ్డి అధ్యక్షతన వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సుగవాసి సుబ్రమణ్యం పాల్గొని ప్రసంగించారు.తాటిగుట్ల శ్రీదర్ రెడ్డి మాట్లాడుతు వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు ఇంటింటికి తీసుకెల్లి అవగాహన కల్పించేందుకు ప్రతి ఒక కార్యకర్త కష్టపడాలని తెలిపారు. తాటిగుట్ల సురేంద్రారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తోందని అన్నారు. సంగంవాండ్ల పల్లి ఎస్సీ కాలానికి చెందిన మహిళలు మాట్లాడుతూ త్రాగడానికి నీటి కొరత తీవ్రంగా ఉన్నది రోళ్లమడుగు నీరు మా కాలనికి వచ్చే విదంగా చర్యలు చేపట్టాలని మనవి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పద్మనాభిరెడ్డి,రామ్మోహన్ రెడ్డి, నేతి ఆంజనేయులు,సర్పంచ్ ఆంజనేయులు, నాగ సుబ్బయ్య, గోవింద రెడ్డి, రాయవెంకటరమణ పాల్గొన్నారు.

విజయహోమ్స్‌లో దొంగలు పడ్డారు

హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ యజమాని ఇంటిలో చోరీ

రూ.25లక్షల విలువైన నగుదు బంగారు, వెండి నగలు అపహరణ

విశాలాంధ్ర-పులివెందుల: పులి వెందుల-కడప వెళ్లే రహదారిలోగల రింగ్‌రోడ్డు సమీపంలోని విజయహోమ్స్‌లో దొంగలు పడ్డారు, హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ యజమాని హరినాథ్‌రెడ్డి ఇంటిలో శనివారం రాత్రి చోరీ జరిగింది. ఈ చోరీ సంఘటనలో లక్ష రూపాయల నగదుతో పాటు రూ.25లక్షల విలువ చేసే 430 గ్రాముల బంగారు, మూడు కేజీల వెండి నగలు అపహరిం చారు. ఈ సంఘటన పులివెందుల ప్రాంతంలో దావానంలా వ్యాపించడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ఇంటి యజమాని బెంగళూరు వెళ్లడంతో పక్కా పథకం ప్రకారం దొంగలు ఈ చోరీకి పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఇటీవల చోటు చేసుకుంటున్న వరుస దొంగతనాలు పులివెందుల పౌరవరులను బెంబేలిస్తున్నాయి. తిరిగి పట్టణ శివార్లలో వియజహోమ్స్‌లో దొంగలు పడటం అందరినీ ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. ఈ వరుస దొంగ తనాలు పట్టణ ప్రజలకు కూడా కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి.ఈ చోరీ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. వీలైనంత త్వరలో దొంగలను పట్టుకుంటామని వారు వెల్లడించారు.

నల్లపురెడ్డిపల్లిలో పూర్వపు విద్యార్థుల సమావేశం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వపు విద్యార్థుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆ మేరకు ఆ పాఠశాల 1984-85బ్యాచ్ పూర్వపు విద్యార్థులు కలుసుకున్నారు. ఆనాటి స్నేహితులందరు ఒక వేదిక పై కలవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయింది. ఆనాటి తీపి గుర్తులు గుర్తుకు చేసుకొంటూ.. ఒకరినొకరు వారి వారి కుటుంబావిషయాలు చెప్పుకోంటూ.. ఎవరెవరు జీవిత చక్రంలో ఏ స్థాణాల్లో వున్నారో తెలుసుకొని ఆందరూ ఆనందం వెళ్ళబుచ్చారు. అందరూ చదివిన బడిని చూసి ఆనాటి వారి చిలిపి గుర్తులు గుర్తుకు చేసుకొంటూ ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు పుష్పనాథరెడ్డి, అజ్జి, గుట్టు భాస్కరరెడ్డి, అంబకపల్లి బాలుడు, కుప్పం చంద్ర శేఖర్, పొట్టిపాటి రమణ, రాము తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ -1 భూ బాధితుల జిల్లా స్థాయి బహిరంగ సభ : సిపిఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర పిలుపు

గత ప్రభుత్వ హయాంలో కబ్జా అయిన ప్రభుత్వ భూములను పరిరక్షించాలంటూ

సిపిఐ తలపెట్టిన బహిరంగ సభకు రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ బద్వేల్ కు రాక

విశాలాంధ్ర - బద్వేలు : గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన భూ కబ్జాలు, ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం మితిమీరిగా జరిగాయని ఆ భూములను పరిరక్షించి అర్హులైన నిరుపేదలకు దళితులకు ఇవ్వాలని గత ప్రభుత్వ హయాంలో వేలాది ఎకరాల భూములను రాత్రికి రాత్రి పేదల భూములను ఆన్లైన్ చేసుకొని వారిపై దౌర్జన్యం చేసి అనేకమంది పోయే అక్రమ కేసులు బనాయించాలని అలాంటి భూ బాధితుల పక్షాన సిపిఐగా పోరాట నిర్వహించాలని అందులో భాగంగా అక్టోబర్ ఒకటో తేదీన సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి గాలి చంద్ర తెలిపారు. ఆదివారం పార్టీ కార్యాలయం జేవి భవనంలో పట్టణ కార్యదర్శి పెద్దులపల్లి బాలు అధ్యక్షతన ఏరియా జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్వేల్ బస్తి అవుతున్న తరుణంలో ప్రభుత్వ భూములకు రెక్కలు వచ్చాయని గత వైసిపి ప్రభుత్వం నాయకులు అధికార దర్పాన్ని అడ్డుపెట్టుకుని కాశీనాయన మండలం అక్కెం గుండ్ల నుండి అట్లూరి వరకు వేలాది ఎకరాల భూములను బినామీ పేర్లతో పొంది కంచెలు వేసుకొని అనేక రకాల పంటలు పండించుకుంటున్నారని వీరందరూ కూడా స్థానికేతరులు అధికంగా ఉన్నారని ఆ మండలంలో ఉన్నటువంటి పేదలకు దళితులకు ఒక్క ఎకరం భూమి ఇచ్చిన దాఖలాలు లేవని కుటుంబాలు పెరుగుతున్న దళితుల కష్టాలు తీరడం లేదని బద్వేలు, పోరుమామిళ్ల పట్టణ ప్రాంతాలుగా విస్తరించడంతో భూముల రేట్లు అమాంతంగా పెరిగిపోయి రియల్ ఎస్టేట్ వ్యాపారం విచ్చలవిడిగా జరుగుతున్నదని ఇప్పటికే పట్టణంలో నకిలీ పట్టాలలో 2000 కోట్ల రూపాయలు అక్రమార్కు సంపాదించారని వారందరి చుట్టాను బహిరంగంగా పరచడం కోసమే ఈ సభను నిర్వహిస్తున్నామని పేదవాడు రెండు సెంట్లు ఇంటి జాగా కోసం పోరాటం చేస్తే పాకలు వేసుకుంటే ఆగమేఘాలపైన అక్రమ కేసులు బనాయించి గుడిసెలను కూల్చి కాల్చివేయటం అనేక సంఘటన చూస్తున్నామని అందుకే భూ బాధితుల పక్షాన పేదల పక్షాన నిలబడటం కోసం ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో విజయవాడలో సదస్సు నిర్వహించామని వచ్చినటువంటి సమస్యలపై రెవిన్యూ మినిస్టర్ అనగాని సత్య ప్రసాద్‌కు వినతి పత్రం రూపంలో ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకా జిల్లా వ్యాప్తంగా వచ్చే సమస్యలపై జిల్లా స్థాయి అధికారులకు రాష్ట్ర ముఖ్యమంత్రికి తెలియ జేస్తామని క్షేత్రస్థాయి ఉద్యమంగా తీసుకుపోతామన్నారు. అందుకే అక్టోబర్ 1న జరిగే ఈ బహిరంగ సభకు ఈ నియోజక వర్గంలోని పేద ప్రజలు గత ప్రభుత్వ హయాంలో ఇబ్బంది పడ్డ భూ బాధితులు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఏరియా జనరల్ బాడీ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ కార్యవర్గ సభ్యులు రవికుమార్ ఇమ్మానుయేల్ పెంచలయ్య విజయమ్మ వెంకటరమణ సునీల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జమిలి ఎన్నికలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: జమిలి ఎన్నికలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని కాంగ్రెస్‌పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి వ్యాఖ్యానించారు. ఆదివారం అన్నమయ్య జిల్లా రాయచోటి కాంగ్రెస్ కార్యాలయంలో అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా నూతనంగా నియమించిన గాజుల భాస్కర్ చేత ఆయన స్వీకారం చేయించారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ జమిలి ఎన్నికలు పిచ్చి తుగ్లక్ చర్య అన్నారు. ప్రతిపక్ష పార్టీగా వైకాపా ప్రభుత్వం వైఫల్యం చెందితే అధకారం చేపట్టిన చంద్రబాబుది ముంచే ప్రభుత్వం.గా మారిందన్నారు. త్వరలో జరుగబోవు స్థానిక ప్రభుత్వాల ఎన్నికల్లో నిర్ణయాత్మక పోషించడంలో కాంగ్రెస్‌పార్టీ ప్రధాన పాత్ర వహిస్తుందన్నారు. ,2029 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం లోకి రావడం,షర్మిలా రెడ్డి ముఖ్యమంత్రి కావడం,కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం,రాహుల్ గాంధీ ప్రధాని కావడం కాంగ్రెస్ లక్ష్యమన్నారు. కేసుల కారణంగా వచ్చే ఎన్నికల నాటికి వైకాపా పార్టీ ఉనికి కోల్పోవడం ఖాయమన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని, ఇది మంచి ప్రభుత్వం కాదని ముంచే ప్రభుత్వం అని తులసి రెడ్డి ఎద్దేవా చేసారు. సూపర్ 6 పథకాలలో ఒక్క సామాజిక ఫించన్లు పంపిణీ పథకం తప్ప మిగతా పథకాలు అమలు కాలేదు అని ధ్వజమెత్తారు. నిరుద్యోగ భృతి అమలు చేయకుండా నిరుద్యోగ యువతను,తల్లికి వందనం పథకం అమలు చేయకుండా విద్యార్థులను, అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయకుండా రైతులను, ఉచిత బస్సు ప్రయాణం,ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు అమలు చేయకుండా మహిళలను,50 సంవత్సరాలకే బిసి,యస్సీ, ఎస్టీ,ముస్లిం మైనారిటీలకు ఫించన్ పథకం అమలు చేయకుండా ఆ వర్గాల వారిని చంద్ర బాబు ప్రభుత్వం మోసం చేసిందని విరుచుకు పడ్డారు.100 రోజుల్లో రు 25 వేల కోట్లు అప్పు చేసిందన్నారు. ఉచిత ఇసుక విధానం తుస్సుమందన్నారు.

ప్రభుత్వ నిబంధనలు గాలికి- ప్లాస్టిక్ నిషేధానికి తూట్లు.!

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి ప్లాస్టిక్ కవర్ల వాడకం రోజురోజుకూ పెరుగుతోంది. దీంతో వాతావరణం కాలుష్యం నీటి కాలుష్యం పచ్చని ప్రకృతి అంతరించి పోవడంతో పాటు వాయు కాలుష్యంతో మానవ మనుగడకు ప్రమాదకరంగా విఫలమయ్యారని పలువురు సామాజిక విద్యావేత్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్లాస్టిక్ వాడకం పర్యావరణానికి మనిషి ఆరోగ్యానికి అత్యంత ప్రమాదకరమని తెలిసినా ప్లాస్టిక్ కవర్ నిషేధించడం లేదు ప్రతిరోజూ కిరాణా షాపులు మొదలుకొని కూరగాయలు వివిధ రకాల ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని వినియోగిస్తున్నారు ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని సంచులు ప్లాస్టిక్ వ్యాపారులు కోట్ల రూపాయలు దండుకుంటున్నారు. దీన్ని నియంత్రించాల్సిన అధికారులు మామూళ్లకు అలవాటు పడటంతో ప్లాస్టిక్ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా మారుతుంది ప్రపంచ పర్యావరణానికి పెనుప్రమాదం పొంచి ఉందన్న విషయం 1930 సంవత్సరం లోనే శాస్త్రవేత్తలు గుర్తించారు ప్లాస్టిక్ వస్తువులు మట్టిలో పూర్తిగా కరిగిపోవడానికి కొన్ని వేల సంవత్సరాలు పడుతుందని ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు1999 లో కేంద్ర పర్యావరణ అటవీ శాఖ మంత్రి నిషేధిస్తూ చట్టాన్నికి ఉత్తర్వులు జారీ చేసింది అయినా వాటి నిషేధంలో ఏమాత్రం నాటినుంచి నేటివరకు ప్రభుత్వాలు మారుతున్నా నిషేధంలో ఎటువంటి మార్పులేదు పూర్తి స్థాయిలో దృష్టి కేంద్రీకరించినట్లు కనబడటం లేదు రోజు రోజుకూ ప్లాస్టిక్ వాడకం మరింత పెరుగుతుందే తప్ప నియంత్రించేవారు లేరు.ప్లాస్టిక్ నిషేధాన్ని అమలు చేయకపోతే రానున్న కాలంలో మరింత ప్రమాదం పొంచి ఉందని చెప్పాలి, పర్యావరణ మార్పు చెంది తీవ్ర కాలుష్యానికి దారి తీసే ప్రమాదం ఉందని మేధావులు, విద్యావంతులు,ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణానికి,మానవ ఆరోగ్యానికి హాని జరుగుతోంది. ప్రతి ఒక్కరూ జ్యూట్ సంచులు ఉపయోగించి,ప్లాస్టిక్ వాడకం తగ్గించనప్పుడే, కాలుష్యం బారి నుంచి బయట పడవచ్చు. ప్రభుత్వ యంత్రాంగం ప్లాస్టిక్ నిషేధంపై ప్రచారం చేసి ప్రజలను చైతన్య పరచాలి. లేకుంటే జీవకోటి మనుగడకు ప్లాస్టిక్ వాడకం హానికరమని. ప్రతి వ్యక్తి ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేసినప్పుడే, ప్లాస్టిక్ నిషేధం సాధ్యమవుతుంది. సంబంధిత మున్సిపాలిటీ అధికారులు, కానీ పంచాయతీ అధికారులు, అప్పుడప్పుడు తనిఖీలు చేపట్టి దుకాణదారులకు,హెచ్చరికలు జారిచేసి జరిమానాలు విధిస్తే తప్ప సాధ్యపడదని నిపుణులు అంటున్నారు.

ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డికి ఘన సన్మానం

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ పరిధిలోని పెద్దరంగాపురం (సరాయిపల్లె) గ్రామంలో ఆదివారం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డికి ఘన సన్మానం లభించింది. గ్రామలో వెలసిన అంకాలమ్మ దేవతను ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి విచ్చేసిన రామగోపాల్‌రెడ్డిని దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో టిడిపి నాయకులు జల్లా మల్లేశ్వరరెడ్డి, వెన్నపూస విష్ణువర్ధన్‌రెడ్డి, వెన్నపూస ప్రతాప్‌రెడ్డిలు ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

రైతు బజార్ పునరుద్ధరణపై బిజెపి హర్షం

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లెలో రైతు బజార్ పునరుద్ధరించడం పట్ల బిజెపి నాయకులు హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ ఐదు మండలాలకు కూడలిగా ఉన్న వేంపల్లి పట్టణంలో ప్రయివేటు స్థలంలో ఉన్న కూరగాయల మార్కెట్ ను తీసివేసి రైతు బజార్ లో కి మార్చాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదితి సింగ్ ఆదేశాలు ఇవ్వడం శుభపరిణామన్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతు బజార్ ప్రారంభానికి నోచుకొక పోవడం తో గత నెల 18 వ తారీకున భాజపా, రైతులతో కలసి రైతు బజార్ ప్రారంభించాలని కోరుతూ రైతు బజార్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు.స్థానిక పంచాయితీ, మార్కెట్ అధికారులు వెంటనే జేసీ ఆదేశాలను అమలు పరచి రైతు బజార్ ను వినియోగంలోకి తేవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నేషనల్ కౌన్సిల్ మెంబర్ కే రామచంద్రారెడ్డి, లక్ష్మిరెడ్డి, బీజేపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్,బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్ సునీల్ కుమార్,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు దశరాథ,మునగల చంద్ర, చరణ్,జనసేన నాయకులు సొక్కం మల్లికార్జున,దేవా ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీయే వంద రోజుల పాలన భేష్

విశాలాంధ్ర- లింగాల: ఎన్డీయే వంద రోజుల పాలన భేష్ అనిపించుకుంది టీడీపీ మండల కన్వీనరు దేవిరెడ్డ సంజీవరెడ్డి అన్నారు. మండలంలోని పార్నపల్లె గ్రామంలో ఆదివారం ఎంపీడీవో లోకేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం అన్న కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నేరవర్చడం ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమన్నారు. కాగా పార్నపల్లెకు చెందిన లక్షుమయ్య అను వికలాంగుడు తనకు 90శాతం వైకల్యం ఉన్నా ఇంత వరకు పింఛన్ రాలేదని, ఐదేళ్లుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా అధికారులు పట్టంచుకోవడంలేదని, సదరం క్యాంపు అధికారులు కూడా తన వైకల్యం గురించి పట్టించుకోలేదని సంజీవరెడ్డికి విన్నవించారు. వైకల్యంలో తనకు జరిగిన అన్యాయాన్ని లక్షుమయ్య వివరించారు. ఇందుకు స్పందించిన సంజీవరెడ్డి వికలాంగుడి విషయాన్ని కలెక్టరు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీనిచ్చారు.

ఇంటింటికి మంచి ప్రభుత్వం కరపత్రాల పంపిణీ

విశాలాంధ్ర-పీలేరు: టీడీపీ అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తయిన సందర్భంగా పీలేరులో ఇంటింటికి మంచి ప్రభుత్వం కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని పీలేరు టిడిపి నాయకుడు ఖాజా పీర్, సచివాలయ సిబ్బంది ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు. సీఎం చంద్రబాబు రాష్ట్రం అభివృద్ధి దిశగా పరిగెడుతున్నదని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆ దేశాల మేరకు ఇది మంచి ప్రభుత్వం కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఖాజాపీర్ తెలిపారు.

గుట్ట కబ్జా..అక్రమార్కులకు రెవెన్యూ దాసోహం

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు పరిసర ప్రాంతాల్లో భూ అక్రమణల పరంపర కొనసాగుతుంది. ప్రభుత్వ,డికేటి భూములు ఆక్రమించుకొని, వాగు, వంకలు, గుట్టలు చెరువుగట్లు వదలకుండా కబ్జాకు పాల్పడి పట్టాలు సృష్టించుకుని అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు.ఈతతంగం కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కూడా కొనసాగడం గమనార్హం. భూ ఆక్రమణలపై పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తీవ్రంగా స్పందించారు..ఎక్కడ సెంట్ భూమి ఆక్రమణకు గురి కాకూడదంటూ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఎవరైనా ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలంటూ ఆదేశించారు.అయినా కూడా ఏదో ఒక మూల ఇలా ఆక్రమణల పరంపర కొనసాగుతుంది.మండలంలోని బోడుమల్లు వారి పల్లి పంచాయతీలోని 932/2 సర్వే నంబర్ కు అనుకోని ఉన్న గుట్టను చదునుచేసి,జగనన్న కాలనీ దారిని సైతం ఆక్రమించుకొని కంచె ఏర్పాటు చేశారు.లబ్ధిదారులు కాలనీలో నిర్మాణాలు చేపట్టాలంటే దారి లేకుండా మూసి వేశారు.విద్యుత్ స్తంభాలకు అనుకోని కంచె నాటారు.సంబంధిత రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సి ఉన్న..కాసులు అక్రమార్కులకు కొమ్ము కాస్తున్నట్లు ఆరోపణలు వెలు వెత్తుతున్నాయి.

పంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించేందుకు కృషి చేసిన ఈఓకు అభినందనలు

సీపీఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి వెంకటేష్

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు పంచాయితీ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలని ఇప్పించాలని గతంలో సీపీఐ - ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పంచాయితీ ఈఓను కలిశామని, కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించడానికి కృషి చేసిన ఈఓ కు సీపీఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్ శనివారం అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న పీలేరు పంచాయితీ అధికారులు కార్మికులకు ఈపీఎఫ్, ఈయస్ఐ ప్రతి నెలా చెల్లించకుండా కార్మికులకు అన్యాయం చేశారని దానితోపాటు అధికారులు, పదవులు ఉన్న నాయకులు సొంత పనులకు ఉపయోగించుకున్న వారికి కూడా పంచాయతీ కార్మికులుగా రికార్డులు చూపించి జీతాలు ఇప్పించడం జరిగిందన్నారు. గత ఎనిమిది నెలల నుండి పెండింగ్ లో ఉన్న ఈపీఎఫ్, ఈయస్ఐ తక్షణమే చెల్లించాలని కోరారు.కనీస వేతనం 26వేలు చెల్లించాలని ,ప్రమాద బీమా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు.

మంచి ప్రభుత్వంలో అందరూ భాగస్వాములు కావాలి :ఎంపీడీవో శంకరయ్య

విశాలాంధ్ర-బి.కొత్తకోట: మంచి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని దీంతో గ్రామాలు పట్టణాలు మరింత అభివృద్ధి చెందుతాయని బి కొత్తకోట ఎంపీడీవో శంకరయ్య అన్నారు. ఆదివారం మంచి ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా స్థానిక దిగుబస్టాండ్ నుండి జ్యోతి చౌక్ రంగ సముద్రం రోడ్ బైపాస్ రోడ్డు కుండా ర్యాలీ నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారని తెలిపారు. అలాగే స్వర్ణాంధ్రప్రదేశ్ 20047 విజన్పై పైనప్రజలను అడిగి సర్వే చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీలు సచివాలయ సిబ్బంది వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వందరోజుల పాలనకు వంద మార్కులు: టీడీపీ

విశాలాంధ్ర-తొండూరు: ఎన్డీయే కూటమి ఆధ్వర్యంలో ఏర్పాడిన వందరోజుల ప్రభుత్వ పాలనకు వందమార్కులు వచ్చాయని పులివెందుల అసెంబ్లీ టీడీపీ ఇన్‌చార్జి బిటెక్ రవి, ఎమ్మెల్సీ బిటి నాయుడులు ప్రశంసించారు. తొండూరు మండలం మల్లేల గ్రామంలో ఎంపీడీవో విష్ణుకుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీలను తప్పక నెరవేరుస్తామన్నారు.ఎన్నికల్లో చెప్పిన విధంగా ప్రతి ఒక్కరికీ రూ.15వేలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనరు శివమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమృతేశ్వర స్వామి దేవస్థానం నూతన కమిటి ఎన్నిక

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అమృతేశ్వర స్వామి దేవస్థానం చైర్మెన్ అధ్యక్షులు కొవ్వూరు రమేష్ రెడ్డి అధ్యక్షతన ఆదివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కమిటి సభ్యులను నియమించినట్లు ఆయన తెలిపారు. అధ్యక్షులుగా కొవ్వూరు రమేష్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా నామా రమేష్ బాబు, కార్యదర్శిగా నామ వాసు, సహాయ కార్యదర్శిగా వల్లంకొండు రఘు వంశీ, సహాయ కార్యదర్శిగా కలసాగర్, కోశాధికారిగా చొక్క విజయ్‌లను నియమిం చారు. వీరితో పాటు కమిటీ సభ్యులను నియమించారు. ఈ సభ్యులు 3 సంవత్సరములు పదవీ కాలంలో సేవలందిస్తారని అధ్యక్షులు కొవ్వూరు రమేష్ రెడ్డి తెలిపారు.

పీఎం సహాయ నిధికి ఆర్థికసాయం అందజేత

విశాలాంధ్ర-పులివెందుల: ముఖ్యమంత్రి సహాయ నిధికి ఇరువురు దాతలు ఆర్థిక సాయం అందజేశారు. ఆ మేరకు పులివెందులకు చెందిన ఒంటెద్దు మల్లికార్జునరెడ్డి రూ.50వేలు, ఒంటెద్దు చంద్రశేఖర్‌రెడ్డి మరో రూ.50116ల చెక్కును పులివెందుల అసెంబ్లీ టీడీపీ ఇన్‌చార్జి బిటెక్ రవికి ఆదివారం అందజేశారు. సహాయ కార్యక్రమాలల్లో ప్రభుత్వానికి అండగా నిలుస్తూ విరాళం అందించిన దాతలను ఎమ్మెల్సీ బిటి నాయుడు, బిటెక్ రవిలు అభినందించారు.

వరద బాధితులకు డాక్టర్.జి ఇందాదుల్లా దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర- పీలేరు : వరద ప్రభావిత ప్రాంత బాధితులకు దుస్తులు పంపిణీ చేసి ఆదుకున్న పీలేరుకు చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నూర్ బాష దూదేకుల కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ డా.జి.ఇందాదుల్లా విజయవాడలోని పాత రాజేశ్వరి పేట,గొల్లపూడి, బొమ్మసాని, సుబ్బారావు నగర్, నివాసులకు చీరలు, లుంగీ, బెడ్ షీట్, మరియు టవళ్ల, పంపిణీ చేసి వరద బాధితులకు సహాయ సహకారాలు అందించిన పీలేరుకు చెందిన డాక్టర్ జి. ఇందాదుల్లా గారి ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో దూదేకుల సంఘం నాయకులు కడప ఆయిల్ మిల్ యజమాని ఓబులేసు, అజంతుల్లా, హబీబుల్లా, ఫైజానుల్లా మండపం పల్లి భాష, ఖాదర్ బాష మరియు గుంటూరు ఆదం షఫీ పాల్గొన్నారు.

సీడీపీఓపై చర్యలు తీసుకోవాలి-సీపీఐ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సుబ్బిరెడ్డి కొట్టాలు-1లో అంగన్వాడి సెంటర్‌లో ఖాళీ అయిన బీసీ-సీ క్యాటగిరికి అనర్హుల నుంచి అర్జీలను సీడీపీఓ హైమావతి తీసుకున్నారని తక్షణం జిల్లా కలెక్టర్ సీడీపీఓపై చర్యలు తీసుకోనవాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ సీపీఐ ఏరియా కార్యదర్శి పి.సుబ్బరాయుడు, సమితి సభ్యులు వై.హరి, మచ్చా శ్రీనులు డిమాండ్ చేశారు.స్థానిక పెన్నానగర్‌లోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సుబ్బరాయుడు మాట్లాడుతూ ఏడాది గడవక ముందే మూడు దఫాలుగా సుబ్బిరెడ్డి కొట్టాలు -1కు అంగన్వాడి కార్యకర్త బీసీ-సీ కేటగిరికి సంబంధించి నియామకంకై నోటిఫికేషన్ విడుదల చేశారన్నారు. అయితే గత జనవరి వరకు ఒక్క అప్లికేషన్ కూడ రాలేదన్నారు. అంటే అక్కడ బీసీ-సీకి చెందిన వారు లేరని రెండు దఫాలు తేటతెల్లం అయిందని కానీ శాంతకుమారి వీధికి చెందిన వీ.దీప 7/80 అప్‌లో నివాసమున్నట్లు తప్పుడు ధృవీకరణలతో సెప్టెంబర్ 17లోపు అలాగే అమృతనగర్‌కు చెందిన శాంతకుమారి సెప్టెంబర్ 20న గడువు దాటిన తర్వాత సీడీపీఓ హైమావదికి అర్జీలు ఇచ్చారన్నారు. నకిలీ అర్జీలను రద్దు చేయవలసిన సీడీపీఓ అందుకు భిన్నంగా వ్యవహరిస్తోందన్నారు. జిల్లా పిడికి స్థానికంగా ఐసీడీఎస్ వారు అంగన్వాడి ఖాళీ స్థలాల్లో ఆయా డోర్ నంబర్లను జత చేసి జారీకి అనుమతి తీసుకుంటారని ఇదే అదునుగా సుబ్బిరెడ్డి కొట్టాల్లో అర్జీదారుల విచారణ జరగకుండా ఇంటర్వ్యూలకు ప్రిపేర్ చేయడం వెనుక మతలబు ఏమిటో అర్థం కావడం లేదన్నారు. ఈ నకిలీ అర్జిదారులు స్థానికత రుజువు చేసుకునేందుకు వారి నివాసపు మ్యాపింగ్ సచివాలయం పరిధిలో లేదని మరి అర్జీదారుల నుంచి తీసుకున్న ముడుపులేంటో జిల్లా కలెక్టర్ తేల్చాలన్నారు. గతంలోనూ నేతాజి నగర్ డోర్ నంబర్ల నోటీఫికేషన్‌కు సంబంధం లేని పవర్ హౌస్ రోడ్డులోని అంగన్వాడి కేంద్రపు పరిధిలోని వారితో అర్జీలను ఇదే సీడీపీఓ హైమావతి తీసుకొని ఇంటర్వ్యూలకు ఆహ్వానిస్తే అప్పుడు సీపీఐగా అనాటి రెవెన్యూ డివిజన్ అధికారికి ఫిర్యాదు చేశామని ఆనాడు సీడీపీఓ హమావతిని మందలించి ఆ అర్జీలను రద్దు చేశారన్నారు. సీడీపీఓపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో వార్డు ప్రజలతో కలిసి ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

సంక్షేమ పాలనే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర – బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని రేకులకుంట పంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సంక్షోభంలో సంక్షేమం అందించి అభివృద్ధికి రెక్కలు తొడిగి మొదటి వందరోజు ల్లోనే ఇది మంచి మంచి ప్రభుత్వం అన్ని ప్రజల్లో చేత అనిపించుకుంటోంది కూటమి ప్రభుత్వం. ఈ 100 రోజుల్లో ప్రజలకు మెచ్చిన కొన్ని ముఖ్యమైన కార్యక్రమాల భాగంగా ప్రజలకు తెలియజేసేం దుకు గ్రామ సభలను ఏర్పాటు చేయడం జరిగిందని మైదుకూరు శాసనసభ్యులు పుట్టాసుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. మండల అభివృద్ధి అధికారి, వెంగ ముని రెడ్డి సర్పంచ్ జోత్న్న, తాహశీల్దార్, దామోదర్ రెడ్డి, మాజీ మండలాధ్యక్షులు, మాలేపాటి సుబ్బా రావు, తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు, చెన్నుపల్లి సుబ్బారెడ్డి, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు,కానాల మల్లిఖార్జున రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, వెంకటేష్ నాయుడు, కొండా ఓబయ్య, రెడ్డి పోలి రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, వెల్లటూ రు సాంబ శివారెడ్డి, పూజ, శివ యాదవ్, వెంకటేశ్వర్లు, రేకలకుంట తెలుగుదేశం పార్టీ నాయకులు పంచాయతీ కార్యదర్శులు సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

కంటి చూపు అందించడమే లక్ష్యం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర – ఒంటిమిట్ట : అందరికీ కంటి చూపు అందిం చడమే ఆకేపాటి ఫౌండేషన్ లక్ష్యమని రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి పేర్కొన్నారు ఒంటిమిట్ట హైస్కూల్లో ఆదివారం ఆకేపాటి ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితమే గా కంటి వైద్య శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ఆకే పార్టీ ఫౌండేషన్ రాష్ట్ర ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. వృద్ధులకు కంటిచూపు లేకపోవడంతో చాలా ఇబ్బంది ఇబ్బంది పడుతుంటారు అన్నారుతిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద వైద్యశాల వైద్యులు వృద్ధులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ చేస్తారన్నా రు. ఈ ఉచితంగా కంటి వైద్య శిబిరా నికి పలు గ్రామానికి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఉచిత కంటి మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభిం చింది. ఉచితంగా భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మంలో వైసిపి నాయకులు ఐరగాం రెడ్డి సుబ్బారెడ్డి మేకపాటి నందకిషోర్ రెడ్డి శేషారెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి నాగార్జున రాజు తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

లడ్డు తయారీలో అక్రమాలకు పాల్పడడం బాధాకరం

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల : హిందువులంతా అత్యంత ఇష్టంగా కొలిచే శ్రీవేంకటేశ్వరస్వామి ప్రసాదమైన లడ్డు తయారీలో జంతువుల కొవ్వు, ఇతరత్రా నూనెలను వినియోగిం చడం బాధాకరమని జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గజనసేన పార్టీ కోఆర్డినేటర్దేరంగుల జగదీష్ పేర్కొన్నారు.ఆదివారం ఆయన స్థానికపార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడు తూ ఇందుకు కారణమైన ఎంతటి వారినైనా శిక్షించాలని కోరారు. లడ్డు తయారీకి వినియో గించే నూనెలను పరీక్షల కు పంపగా అక్కడ అక్రమాలు జరిగినట్లు బహిర్గతమైందని గుర్తుచేశారు. ఇవేమీ గమనించ కుండావైసీపీ ఎమ్మెల్సీ రాష్ట్రంలోని కూటమిప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతోందని ఆరోపించడం హాస్యా స్పదంగా ఉందన్నా రు. వందరోజుల ఎన్డీఏ కూటమిపాల నలో సాధించిన ప్రగతిని ప్రజలు గుర్తించారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఏవిధంగా వ్యవస్థలను దుర్వినియోగం చేసిందో ప్రజలు గుర్తించారని ఈకారణంగానే వైసీపీని 11 స్థానాలకే పరిమి తం చేశారని గుర్తుకుతెచ్చారు. దుశ్చర్యలకు పాల్పడినవారికి శిక్ష తప్పదని ఆయన హెచ్చరించారు.

ప్రతి పౌరుడు స్వచ్ఛతని ప్రాథమిక బాధ్యత భావించాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రతి పౌరుడు స్వచ్ఛతని తమ ప్రాథమిక బాధ్యతగా భావించి తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎస్బిఐ రీజనల్ మేనేజర్ శ్రీవాణి కిషోర్ కుమార్ రెడ్డి సూచిం చారు. ఈ సందర్భంగా మీడి యాతో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈ నెల 17వ తేదీ నుండి ప్రారంభించిన స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా భారతీయ స్టేట్ బ్యాంక్ ఏర్పాటు చేసిన స్వచ్ఛతాహి కార్యక్రమంలో తాము పాలు పంచుకున్నామన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను అలవర్చుకోవాలని కోరారు. అలాగే ఈనెల 26 వ తేదీన స్టేట్ బ్యాంక్ వారు స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలలో పాల్గొన్నవారు. తమకు దగ్గరలో ఉన్న ఎస్బిఐ బ్రాంచ్ లో వివరాలు ఇవ్వగలరని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కడప మున్సిపల్ కమిషనర్ వై ఓ నందన్, కె. రాకేష్ చందన్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ జి జనార్ధన్ పాల్గొన్నారు. అనంతరం భారతీయ స్టేట్ బ్యాంకు కడప ప్రాంతీయ కార్యాల యము నేతృత్వంలో ఆదివా రం ఉదయం 6 గంటలకు, "స్వచ్ఛ భారత్" "స్వచ్ఛత హిసేవ-2024" కార్యక్ర మాన్ని పురస్కరించు కుని స్టేట్ బ్యాంకు ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు కడప గాంధీ బొమ్మ వద్ద ర్యాలిని ప్రారంభించి, కడప పట్టణ ప్రధాన కూడలిలో, సెవెన్ రోడ్స్, ఎర్రముక్కపల్లి నుండి పయనించిన ర్యాలీ, గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణం వద్ద పారిశుద్ధ్య పనులతో ముగిసింది. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంకు ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, స్టేట్ బ్యాంకు కస్టమర్లు (వినియోగదారులు), పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర – బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని సిసి రోడ్లు భూమి పూజ, వాటర్ ట్యాంక్‌ని ప్రారంభించిన మైదు కూరు శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. బాదాయపల్లె, చీకటివారి పల్లె సీసీ రోడ్లకు, ఒక కోటి 25 లక్షలు రూపాయలు, వివిధ రేకలకుంట ఎస్సీ కాలనీ వాటర్ ట్యాంక్ ని ప్రారంభించడం జరిగింది. నిధులు మంజూరు చేసి, రేకలకుంట నుండి బ్రహ్మ సాగర్ వైపున మఠానికి రోడ్డు ఏర్పాటు చేస్తామని రేకలకుంటకు ఎత్తిపోతల పథకం కింద ఏర్పాటు చేస్తామని గతంలో మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ హామీ ఇచ్చారని వాటిని అమలు చేసేందుకు శ్రీకారం చుట్టుతున్నామని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ పంచాయతీపై ప్రత్యేకంగా దృష్టి పెడతామని ఆయన పేర్కొన్నారు. బ్రహ్మంగారి మఠానికి తన తనయుడు పుట్ట మహేష్ కుమార్ యాదవ్ పార్లమెంట్ సభ్యునిగా తన నిధులు నియోజకవర్గానికి 17 కోట్ల రూపాయలు మంజూరు చేసుకోవడం జరిగింది అందులో భాగంగానే బ్రహ్మంగారి మఠాకి జిల్లా పరిషత్ హై స్కూల్ కు కొన్ని అభివృద్ధి పనులకు ముదున్నర కోటి నిధులు మంజూరు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రేకలకుంట పార్టీ యువ నాయకులు ప్రతా ప్ నాయుడు వారి బ్రదర్స్ వెంకటేష్ నాయు డు, ఓబయ్య నాయుడు గంగి నాయుడు. గుర్రప్ప గంగయ్య నాయుడు, వెంకటేశ్వర్లు నాయుడు, పంచాయతీ కార్యదర్శి, సురేష్, బాబు, వెలుగు ఏపీఎం, ప్రకాష్ రావు, మండల వ్యవసాయ అధికారి, ప్రవీణ్, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, హరికృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్టీఐ రాష్ట్ర అధ్యక్షులుగా గూడుపల్లి రాజారెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు: సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా వెలిగల్లు గ్రామానికి చెందిన తనను నియమిం చినట్లు గూడుపల్లి రాజారెడ్డి పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ తన నియామకానికి సహకరిం చిన ఆర్టీఐ జాతీయ అధ్యక్షుడు అశోక్ కుమార్ శుక్లాకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు సమాచారం తెలుసు కునేందుకు వీలుగా అన్నా హజారే భారత ప్రభుత్వాన్ని ఒప్పించి సమాచార హక్కు చట్టం 2015 ను అమలయ్యే విధంగా చెయ్య డం శుభపరిణామం అన్నారు. ఈచట్టం ద్వారా సైనిక రహస్యాలు మినహా అన్ని రకాల ప్రభుత్వ సేవల సమాచారాన్ని తెలుసుకునే వీలుంటుం దన్నారు.ప్రతీ పౌరుడు తప్పకుండా సమాచార హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సంక్షోభాన్ని సంక్షేమంగా మార్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదే

విశాలాంధ్ర – రైల్వేకోడూరు: రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఎన్నో సవాళ్లు ఇబ్బందులు ఎదుర్కొం టూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తున్నారని తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పేర్కొన్నారు. రాష్ట్రా న్ని స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చి దిద్దడమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని కొనియాడారు. చిట్వేల్ మండలంలోని కె కందులవారిపల్లి హైస్కూల్ ప్రాంగణంలో ఆదివారం నిర్వహిం చిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాడి తప్పిన రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సంక్షోభంలోనూ సంక్షేమాన్ని అందిస్తున్న ప్రభుత్వం అని ప్రశంసించారు. ప్రజల మధ్య ప్రభుత్వం 100 రోజుల పండుగ కొనసాగుతుం దన్నా రు. రైల్వేకోడూరు నియోజక వర్గాన్ని అన్ని విధాలా అభివృ ద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో కూటమి నాయకులు ముక్కా సాయివికాస్ రెడ్డి,కట్టా గుండయ్యనాయుడు, తాతంశెట్టి నాగేంద్ర,బత్తిన వేణు గోపాల్ రెడ్డి,కెకె చౌదరి,మద్దిన గిరి, యర్రగుండ్ల జయ ప్రకాష్, సంగరాజు రవికుమార్ రాజు,ఎస్ఐ రఘురాం, ఎంపిడిఓ శివరామిరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ డిఇఇ ఎం మహేశ్వర, ఎఇ ఆర్ వెంకటరమణ, రాజుకుంట సర్పంచ్ గుత్తి నరసింహులు,పిఆర్ ఎఇ అంజనేయప్రసాద్,వెలుగు ఎపి మల్లిఖార్జున రాజు, కావుటూరు రవీంద్రనాయుడు, కాకర్ల నాగార్జున,కట్టా మనోజ్ కుమార్,కూటమి కార్యకర్తలు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

"ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" తాత్కాలిక రద్దు !

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఈ నెల 23న (సోమవారం) జరగాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమా న్ని (గ్రీవెన్సు) తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 100 రోజు ల్లో సాధించిన విజయాలు, ప్రగతిని జిల్లా ప్రజలకు తెలియచేసేందుకు "ఇది మంచి ప్రభుత్వం", అలాగే స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ -2047 కార్యక్రమాల్లో భాగంగా జిల్లా అంతటా గ్రామసభలు నిర్వహిస్తున్న సందర్భంగా ఈ నెల 23న (సోమవారం) జరగా ల్సిన ప్రజల నుండి వినతులను స్వీకరించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని తాత్కాలిక రద్దు చేశామన్నారు. జిల్లా అధికారులు, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, పం చాయతీ ప్రత్యేక అధికారులు, మున్సి పల్ కమీషనర్లు, ఎంపిడివోలు, పంచా యతీ సెక్రెటరీలు, ఇతర అధికారులు "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కావున జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించగల రని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

వరద బాధితులకు సామగ్రి పంపిణీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : విజయవాడ వరద బాధితులకు దుప్ప ట్లు, లుగీలు, టవల్స్, చీరలతో కూడిన సామగ్రి పంపిణీ చేశామని దూదేకుల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఆయిల్మి ల్ ఓబులేసు, రాయలసీమ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇదాఅందుల్లా పేర్కొన్నారు. ఆదివారం విజయవాడలోని ముంపు ప్రాంతాలైన పాత రాజరాజేశ్వరిపేట, గొల్లపూడి, బొమ్మసాని సుబ్బారావు నగర్ ప్రాంతాల్లో పర్యటించారు. అనం తరం బాధితుల ఇబ్బందులను గమనిం చి వస్తు సామగ్రిని పంపిణీ చేశామ న్నారు. ఇటువంటి విపత్తుల సమయా ల్లో దాతృత్వం అవసరమని తెలిపారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్ఐ ఖాదర య్య, అజ్మతుల్లా, మంటపంపల్లి బాషా, పోతుగంటిపేరయ్య, పాల్గొన్నారు.

స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం

విశాలాంధ్ర- సిద్దవటం : సిద్దవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కనుములోపల్లె గ్రామ సమీపాన శ్రీ శ్రీ మందగిరి శనీశ్వర స్వామి గుడి దేవస్థానం వద్ద జియా లజీ ఇన్ జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో స్వభావ స్వచ్ఛత - సంస్కార స్వచ్ఛత కార్యక్ర మం ఏర్పాటు చేయడమైనది. మొక్క లు నాటి, దేవస్థానం పరిసర ప్రాం తాలలో చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో కాడే శ్రీనివాసులు నాయుడు, తూర్ర ప్రతాప్ నాయుడు , నాగం నరసింహారెడ్డి, బొద్దే వెంకట రమణ నాయుడు, రెడ్డయ్య నాయుడు, సుబ్బయ్య నాయుడు, నరసింహానాయు డు, వెంకట్రామయ్య, పాల్గొన్నారు.